నూతనఆంధ్రరాష్ట్రమంత్రివర్గంలోపదవులకైవేట

కాంగ్రెసుతో కలియుడానికి లోక్, ప్రజాసోషలిస్టు నాయకులపోటీ

స్వార్థపరుల ఎత్తులకు వ్యతిరేకంగా గ్రామ గ్రామాన సభలు జరపమని ప్రజలకువిజ్ఞప్తి

నూతన ఆంధ్రరాష్ట్రంలో మంత్రి పదవుల పంపకానికి స్వార్థపరులైన రాజకీయ నాయకు లెలా పెనగులాడుతున్నారో ఈ వ్యాసం వివరిస్తుంది. ఆంధ్ర శ్రేయోభిలాషులంతా, ప్రజాస్వామ్యవాదులంతా వీరి మోసాన్ని గుర్తించి యిట్టివారికి ఆంధ్ర రాజకీయాల్లో స్థానం లేకుండా చేయాలని కర్తవ్య ప్రబోధం చేస్తుంది.

రాబోయే ఆంధ్ర రాష్ట్రంలో మంత్రి పదవులు పంచుకోడానికి స్వార్థపరుల మధ్య రాజీలేని పోరాటం ప్రారంభమయ్యాయి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు అదే పనిగా లోక్ పార్టీ నాయకులతోనూ, ప్రజాసోషలిస్టు నాయకులతోనూ, స్వతంత్రులతోనూ ఎడతెరపి లేకుండా మంతనాలు జరుపుతున్నారు

ఇలా మంత్రి పదవుల కొరకు బేరాలు సాగిస్తున్న వివిధపార్టీల నాయకులు ఆంధ్రదేశాభివృద్ధికి తాము కలలించబోయే కార్యక్రమం ఏమిటో యింతవరకు ప్రకటించలేదు నిత్యావసరపు వస్తువుల కొరతతో బాధపడుతున్న రాయలసీమ సోదరులను పునరుద్ధరించడానికి, తెలుగు భూమిని సస్యశ్యామలంగా చేసే పథకాలు కూడా పార్టీలతో వర్గీకరణలు చేయడానికీ, ఆంధ్ర పరిశ్రమలను అభివృద్ధిచేసే మన పట్టణాలలోని నిరుద్యోగ సమస్యను పారద్రోలడానికి, ఆంధ్రదేశాన్ని సుఖ సంపదలతో వర్ధిల్లునట్లు చేయడానికి వారికి ఏ విధమైన ప్లాను లేదు

మంత్రి పదవులను ఎలా ఆక్రమించుదామా, ఎన్ని పదవులను అరుపుకుందామా అనేదే వారి ఆలోచనల్యం ఈ పోటీలో కాంగ్రెసుతో కలియడానికి లోక్ పార్టీ – ప్రజాసోషలిస్టు పార్టీ నాయకులు పందెంవేసి పరుగెత్తుతున్నారు.

లోక్ నాయకుల పిక్కబలం

లోక్ పార్టీ నాయకులు 1951 లో రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షతకు సంజీవరెడ్డిగారితో చేసిన పోటీలో రంగారావు ఓడిపోయేవరకు కాంగ్రెసువారే ఓటుమీతో పళ్ళు పులిసి కాబోలు 'కాంగ్రెసు సంస్థ కుళ్ళి పోయింద'న్నారు ప్రకాశంగారితో కలసి కొన్ని రోజులు ప్రజా పార్టీలో వున్నారు. ఆంధ్రదేశంలో ఆ పార్టీ నాయకులుగా ఎవరుండాలా అనే సమస్యపై రంగారావుగారికీ ప్రకాశంగారికీ పోటీ పడింది పరస్కరించుకోలేక రంగారావుగారి ముఠా విడిపోయి కృపాకిలోక్ పార్టీని స్థాపించుకున్నారు

జాతీ ముఖ్యమంత్రిగా వచ్చినప్పటినుంచీ మద్రాసు అసెంబ్లీలో లోక్ పార్టీ రాజాజీ మంత్రివర్గాన్ని బలపరుస్తూనే వున్నారు మంత్రివర్గంలో చేరాలని అనేకసార్లు బేరాలు సాగించారు కాని వ్రతం చెడినా ఫలం దక్కలేదు

రాబోయేఆంధ్రరాష్ట్రంలోకమ్యూనిస్టుపార్టీ బలంగా వుంటుంది కాబట్టి కుళ్ళిపోయిన కాంగ్రెసు "రామరాజ్యాన్ని" రక్షించడానికి బద్ధకంకలుగుతున్నారు అఖిల భారత పార్టీగా కాంగ్రెసుతో సమాన స్థాయిలో రాజీచేసికోవాలని ఆర్యరంగారు ప్రధాని నెహ్రూతో రాయబారాలు సాగించారు

కాని ఆ ఎప్పుడకని రుచి కలిగింది. ప్రజాసోషలిస్టులు తమకంటే ముందుగానే కాంగ్రెసుతో చేతులు కలుపుకొనారని భయంవేసింది అందుచేత చేమకూరుగా అసెంబ్లీ కాంగ్రెసు పార్టీలో అనుబంధ సభ్యులుగా చేరడానికి అంగీకరించారు.

పదవుల మమకారం

[illegible] పోయిందని విడచిపెట్టారు కాంగ్రెసు పార్టీలో లోక్ పార్టీ [illegible] మంత్రివర్గం ఏర్పడినా [illegible] మద్రాసు అసెంబ్లీలోని లోక్ పార్టీ సభ్యులు 18 మందిలో 14 గురు యిప్పటికే కాంగ్రెసు పార్టీలో చేరారు.

సీలమల్లాడి [illegible] ప్రాంతానికి హోంగారు [illegible] వర్గాన్ని [illegible] శ్రీ [illegible] రెడ్డిగారు చేరి [illegible] "తమ [illegible] వర్గంలోని ప్రజాభిప్రాయం తెలుసుకుంటేగాని [illegible] అమలు జరుపుతుందనే విశ్వాసం ప్రజల కెవ్వరికీ లేదు.

రాజధాని సమస్య

నీలం సంజీవరెడ్డిగారు జరుపుతున్న ఈ మంతనాలలో రాజధాని సమస్యను కూడ సాంచికగా ఉపయోగించుతున్నట్లు స్పష్టమవుతుంది. ఒక్కొక్క పోటీదారుకొక్కొక రివద్ద రోజుకొక విధంగా ప్రకటనలు చేస్తున్నారు.

ఉదాహరణకు విజయవాడ న్యాయవాదుల సమావేశంలో మాట్లాడుతూ, 'రాజధాని విషయమై అన్ని పార్టీలతోనూ సంప్రదించుతానని, ఏకగ్రీవంగా నిర్ణయించుదునట్లు చూస్తానని చెప్పాడు మద్రాసు వెళ్లాక కమ్యూనిస్టేతర పార్టీలతో మాత్రమే సంప్రదించుతానని ప్రకటించాడు. రెండు రోజులయినా గడవకముందే ఎందుకో యింతమార్పు?

రాయలసీమ అసెంబ్లీ సభ్యుల సమావేశమనే పేరుతో కాంగ్రెసుపార్టీకి, లోక్ పార్టీకి చెందిన 19 మంది సమావేశము రాజధాని రాయలసీమలోనే వుండాలని తీర్మానించారు. పత్రికల వార్తలను బట్టిచూస్తే ఆ సమావేశానికి సంజీవరెడ్డిగారి పరోక్షమద్దతువుందా అని పిస్తుంది.

గుంటూరు బహిరంగసభలో మాట్లాడుతూ రెడ్డిగారు శ్రీ బాగ్ ఒడంబడిక ప్రకారం రాజధాని హైకోర్టులలో తమ కిష్టమైనదానిని కోరడానికి రాయలసీమవారికి హక్కుందని చెబుతూ, మద్రాసు సమావేశ నిర్ణయాన్ని సమర్థించారు. 20 లక్షల జనసంఖ్యవున్న కోస్తాజిల్లాలకూ 10 లక్షల జనసంఖ్యవున్న రాయలసీమ జిల్లాలకూ ఒకే ప్రాతినిధ్య ముండాలన్న శ్రీ బాగ్ ప్యాక్టును – ప్రజాస్వామ్య సూత్రాలకే విరుద్ధమైన దానిని గౌరవించాలని సంజీవరెడ్డిగారు పదే పదే చెబుతున్నారు.

పాచిక మాత్రమే

మరోవైపు ప్రకాశంపంతులుగారితో సంప్రదింపులలోకూడ రాజధాని సమస్యను పాచికగా ఉపయోగించుతున్నట్లు తెలుస్తూంది. విజయనగరం రాజాగారి ఆధ్వర్యాన ప్రజాసోషలిస్టు పార్టీ నాయకులు విశాఖపట్నంలో రాజధానిని ఏర్పరచాలని కోరుతున్నట్లు తెలుస్తూంది. ప్రకాశం గారితో జరిపే మంతనాలలో సంజీవరెడ్డిగారు రాజధానిని వైజాగ్‌లో ఏర్పరచడానికి సుముఖత చూపినట్లు మద్రాసు పత్రికా ప్రచారంలో తీవ్రమైన వదంతులున్నాయి.

ఇవన్నీ చూస్తే సంజీవరెడ్డిగారికి సత్వరాంధ్రరాష్ట్ర నిర్మాణంగాని, రాయలసీమప్రజల ఇబ్బందులను తొలగించడంగాని లక్ష్యంకాదని స్పష్టపడుతుంది. ఒక వైపున శ్రీ బాగ్ ప్యాక్టు అంటున్నాడు. రెండో వైపున రాజధానిని వైజాగ్‌లో పెట్టడానికి కూడ మంతనాలు ఆడుతున్నారు.

తను అధ్యక్షత ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెసు మంత్రివర్గాన్ని ఏర్పరచడమే తిరి పరమాశయం. ప్రజలకు చేసిన వాగ్దానాలను భంగపరచి కాంగ్రెసుతో చేరనున్న అవకాశవాదులందరితో మంతనాలు జరిపారు. ప్రధాని నెహ్రూతో ఆమోదముద్ర వేయించుకోడానికి లోక్ పార్టీ లచ్చన్నగారితో కలసి ఢిల్లీ వెంచేశారు.

మూనాళ్ల ముచ్చటే

కాంగ్రెసు నాయకులు ఆశించుచున్నట్లు కమ్యూనిస్టేతర కూటమి ఏర్పడినప్పటికీ ఈ ప్రజా విశ్వాసాన్ని పొందలేదు. ఏమంటే కాంగ్రెసేతర పార్టీల నాయకులు ఎన్నికలలో కాంగ్రెసు సుంకర్లార్లాన్ని ఎదిరించి పోరాడుతామని ప్రజలకు చెప్పి ఓట్లు సంపాదించినవారే. అందుచేత ఎన్నికల వాగ్దానాలకు విరుద్ధంగా కాంగ్రెసుతో చేరినందున వారికి ప్రజాపునాది లేదు.

అంతేగాక ఆంధ్ర ప్రజల జాతీయ వాంఛ పరిపూర్తి గావించడం చేయడానికి ఆంధ్ర కాంగ్రెసు నాయకులు అనేక అడ్డుపుల్లలు వేశారు. కృష్ణానది నీటిని దక్షిణానికి తరలించుకుపోవాలని మద్రాసు ప్రభుత్వం కుట్రపన్నుతూ వుంటే ఆంధ్రకాంగ్రెసు మంత్రులు దానిని వ్యతిరేకించలేదు. పైగా ఆశీర్వదించి, నిమ్మకు నీరెత్తినట్లు కూర్చున్నారు.

అంధ్రప్రజలు నీరోచితంగా పోరాడి, కాంగ్రెసుపార్టీ కుట్రలధిక్కరించి, రాష్ట్రాన్ని సాధించుకున్నారు కృష్ణా నీటిని దక్షిణానికి తరలించుకుపోయే పన్నాగాన్ని ఓడించారు.

కాంగ్రెసుపార్టీ ఆంధ్రదేశానికి తలపెట్టిన ద్రోహాన్ని ఎదిరించి పోరాడి దిగ్విజయం గావించిన ఆంధ్రప్రజలు కాంగ్రెసుపార్టీ చేస్తున్న ఈ మంతనాలను అంగీకరించడంలో సందేహం లేదు. ఎన్నికల వాగ్దానాలను తుంగలో నదలి కాంగ్రెసు పార్టీతో చేరుతున్న వారిని సహించరు.

ఆంధ్రదేశాభివృద్ధికి ప్రజాస్వామ్యవాదులందరూ కలిసి పనిచేయాలని ఆంధ్ర ప్రజలు కోరుతున్నారు. కమ్యూనిస్టు వ్యతిరేకకూటమి ఆ లక్ష్యాన్ని సాధించలేదు. స్వార్థప్రయోజనాలేవారి పరమాశయం. మంత్రి పదవులే వారి లక్ష్యం. ప్రజాశ్రేయస్సుకోరకు పాటుపడే కార్యక్రమం వారికిలేదు.

అందుచేత ప్రజాశ్రేయస్సుకు విరుద్ధంగా స్వార్థప్రయోజనాలతో నిర్మించబడే యీ కూటమి ఎంతో కాలం మనలేదు. దొంగలమధ్య తగాదా తప్పదన్నట్లుగా స్వార్థపరులమధ్య ఐక్యత కూడ మున్నాళ్ళే ముచ్చటే!

ఆంధ్ర ప్రజల కర్తవ్యం

జనరల్ ఎన్నికలలో ప్రజలముందు నిలబడినప్పుడు చేసిన వాగ్దానాలకు విరుద్ధంగా అవకాశవాదులు, స్వార్థపరులు ఏ విధంగా మంత్రి పదవులపై మక్కువతో కాంగ్రెసుతో చేరుటకు కలపడానికి తహతహలాడుతున్నారో ప్రజా స్వామ్యవాదులంతా గమనించాలి. ఆంధ్రదేశ శ్రేయస్సుకు విరుద్ధంగా, ప్రజాభీష్టానికి విరుద్ధంగా నడచే వారికి ఆంధ్ర రాజకీయాలలో స్థానం వుండబోదని రుజువు చేయాలసిన బాధ్యత ప్రజాస్వామ్యవాదు లందరిపైనా వుంది.

ఆంధ్ర ప్రజలంతా ఎన్నికల వాగ్దానాలను భగ్నం చేస్తున్నవారిని జాగ్రత్తగా కనిపెట్టాలి. జనరల్ ఎన్నికలలో మోసగాళ్ళను, ద్రోహులను ఓడించినట్లే ఈ కొత్తదనాన్ని కోర్గలకు కూడ బుద్ధి చెప్పగల శక్తి ఆంధ్ర ప్రజలకు ఉంది.

ఆంధ్రదేశ శ్రేయస్సుకు వ్యతిరేకంగా నిర్మించబడే కూటమిని సహించమని తెలుగు ప్రజలంతా ఎలుగెత్తి చాటాలి. ప్రజాస్వామ్యవాదులంతా ఏకం కావాలని గ్రామ గ్రామాన సభలు, వూరేగింపులు జరిపి, ప్రజావాంఛను ప్రతిధ్వనింపజేయాలి.

విశాలాంధ్ర

నివేదం

శ్రీ పిల్లలమర్రి హనుమంతరావు

పక్షిరుతాల
వెకిలి నవ్వులు
పిక్కటిల్లాయి!
అంతరంగాన అగ్నిసర్పం
వేయిముఖాల కక్కుతోంది!
అంబుధిలోపల బడబాగ్ని
ఉవ్వెత్తుగా చెలరేగింది!
కానసంలో కార్చిచ్చు
కరాళ జిహ్వాల
జాచింది!
అంధకార బంధుర వీధుల్లో
దారుణ సూరణ తిమిరాల్లో
భీకర తాండవ వేదుల్లో
దీపం కంపంతో కదలాడింది!
పాపం భయంతో పాకాడింది!
శబ్దం బెదురుతో నడుమాడింది!
[illegible]
బెండు బారింది!
గళం గరళ యుతమై
మండి పోయింది!
మేళ తిమ్మిరెక్కి-
మొద్దు బారింది!

ఏమీ పాతాళపు భయద
గాంభీర్యం
అయ్యో పాషాణపు కఠిన
కార్కశ్యం!
ఇదిగో కోపఘూర్ణితాగ్నిగుండం
అమ్మో విషపూరితాశనిపాతం!
క్రుంగిపోయె క్రుంగిపోయె
హృదయమే కుమిలిపోయె!
ప్రిదిలిపోయె ప్రిదిలిపోయె
హృదయమే వక్కలాయె!
సర్వమాయె దగ్ధమాయె
హృదయమే భస్మమాయె!
పాతాళపు లోతుల్లో
పాషాణపు గతుకుల్లో
అగ్నిగుండపు అగ్రాల్లో
అశనిపాతపు అరుపుల్లో
గుభేలున పడి
వలుగుకు పడి
చెవి చిల్లులడి
ఆశ పొడిగట్టింది!
[illegible]
హృన్యాన్నే
[illegible]
[illegible] ధ్యాన్నే
[illegible]
[illegible]
[illegible]

చైనాప్రజలు కన్నకలల కొక వాస్తవిక రూపం

ఈ సంవత్సరమే దేశ వ్యాపితసాధారణఎన్నికలు

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన అమెరికన్ సామ్రాజ్యవాదులతోను కొమింటాంగ్ ప్రభుత్వంతోను, తీవ్రపోరాటం గావించి, తమ మాతృదేశ బంధవిముక్తిని కావించి, స్వాతంత్ర్యాన్ని నూత్న ప్రజాస్వామిక పరిపాలనను సాధించిన నవ చైనా ప్రజలు, ఈ సంవత్సరం, దేశంలో జరగబోయే సాధారణ ఎన్నికలలో పాల్గొని చరిత్రాత్మక జాతీయ నిర్మాణాన్ని నిర్వహించ బోతున్నారు

ఈ సంవత్సరం చైనాలోని వివిధ ప్రాంతాలలోను, లోకల్ ఏ ఫుల్సు కాంగ్రెసుకు సర్వసాధారణ ఎన్నికలు జరుగబోతున్నవి అత్యంత ప్రధాన రాజ్యాంగ యంత్రమైన అఖిల చైనా ప్రజాకాంగ్రెసు ప్రాతిపదికపై దాని ఎన్నికలు, స్థానిక ఎన్నికల తదనంతరం జరుపబడతాయి ఈ కాంగ్రెసు ఒక రాజ్యాంగ చట్టాన్ని రూపొందించగలదు జాతీయ నిర్మాణ దృష్ట్యా ప్రథమ పంచవర్ష ప్రణాళికను తయారుచేసి, సెంట్రల్ ఫీపుల్సు గవర్నమెంటుకు నూతన ఎన్నికలను జరిపస్తుంది సెంట్రల్ ఏ ఫుల్సు గవర్నమెంటు కౌన్సిల్ జనవరి 13 న మావో అధ్యక్షతను సమావేశమైనపుడు పై నిర్ణయాలను అమలులోపెట్ట నిశ్చయింపబడింది

ఏభై ఎళ్ళ ప్రజల కలలు

కేంద్ర ప్రజా ప్రభుత్వ కౌన్సిల్ అంగీకరించి ఆమోదించిన ఈ తీర్మానములో, చైనా ప్రజలు గత అర్ధశతాబ్దం నుండి ఏ ఆదర్శాలకోసం, ఏ ఆశయాలకోసం, కలలు కంటూ వచ్చారో అందుకై పోరాటాలను నడిపారో, ఆ కార్యక్రమాలను దిగ్విజయంగా ఆచరణలో పెట్టటందుకై తగు ఏర్పాటులు కావింపబడినవి

మంచూ రాజవంశం చైనాను పరిపాలిస్తున్న రోజులలోనే, అంటే ఏభై సంవత్సరాలకు పూర్వమే, ప్రజాస్వామిక రాజ్యాంగశాసనం రచియింపబడి అమలులో పెట్టబడెననే ఆందోళన, ఒక ఉద్యమం, చైనా ప్రజానీకంలో బయలుదేరింది ఆ రోజులలో మంచూ పరిపాలన, రాజ్యాంగయంత్రం అనేక సామ్రాజ్యవాదశక్తుల, దురాక్రమణకు లొంగిపోతూ, క్షీణించి కావడమారంభించింది ప్రజాస్వామిక రాజ్యాంగ చట్టం రచింపబడాలనే నాటి ఉద్యమంలో రెండు పరస్పర విరుద్ధ ధోరణులు ప్రబలంగా వుండేవి. అప్పుడప్పుడు ఈ రెండు ధోరణులు ఈ ఉద్యమంలో స్పష్టంగా పొడచూపేవి. ఒకే ధోరణివారు సంస్కరణవాదులు. చైనా దేశాన్ని తమ ఆధిపత్యం క్రిందకు తెచ్చుకోవాలని ప్రయత్నించే విదేశీ సామ్రాజ్యవాద శక్తులతో తమ దేశంలోని అగ్ర గ్యాండ వర్గాలతో ధృఢతర స్నేహాన్ని వాంఛిస్తూ, బయటకు మాత్రం ఈ సంస్కరణవాదులు, ప్రజాస్వామ్యం, రాజ్యాంగచట్ట రచన అనే ముసుగును ధరించేవారు

విప్లవవాద దొరలు

ఈ ఉద్యమంలోని రెండవది ఎగ్జవ వాద్యోరణ. చైనాదేశాన్ని తమ గుప్పిటలో పులుచుకోవాలని ప్రయత్నించే విదేశీక సామ్రాజ్యవాదులను, తమ ఆధిపత్యం ఏదుత్రాంపడలనీయరాదని ప్రయత్నించే చైనాలోని ఫ్యూడల్ వర్గాల పరిపాలనను, ప్రజావిప్లవంద్వారా సమూలంగా నాశనంచేసి, తుడిచిపెట్టి, సర్వసాధారణ ప్రజా ఎన్నికలతో వాస్తవమైన ప్రజాస్వామిక రాజ్యాంగ వర్గాన్ని తుడిచిపెట్టి కార్యక్రమ మారంభమయింది. అమెరికన్ దురాక్రమణను ప్రతిఘటింపబడంతోనూ, కొరియా దేశభక్తులకు సహాయమందించడంలోనూ సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజా ఉద్యమంలో ఒక నూతనశక్తి ఉద్రేకం, జనించటంతో ప్రజలలో దేశభక్తి వెల్లివిరిసింది. తమ పోరాటాలలో ప్రజలు నూతన పాఠాలను నేర్చుకోగలిగారు. చైనాలో యింకా మిగిలివున్న పాత్రాజ్యవాద ప్రభావాలను అవరోధకశక్తులను ప్రాతిపదికలో తుడిచిపెట్టడం జరిగింది. ప్రభుత్వ యంత్రాంగంలో, ప్రజాసంస్థలలో; నిరంకుశత్వ ధోరణికి, దుర్వ్యయాన్ని అసమర్థతను, అవినీతిని సమూలంగా నాశనం చేయాలనే ఆశయంతో బయలుదేరిన శాన్‌ఫాన్ ఉద్యమం, వ్యక్తిగత వ్యాపారసంస్థలలో, వాణిజ్య సంస్థలలో, వుండే అవినీతిని, లంచగొండితనాన్ని పన్నులను ఎగవేసే విధానాన్ని ప్రభుత్వ సొత్తును కాజేసే యత్నాలను, వస్తువులరహస్యంగా చేరవేసే ప్రయత్నాలను మార్కెట్ స్పెక్యులేషన్ కోసం సమాచారం సేకరించడానికై వ్యాపార సంస్థలు నెలకొల్పిన గూఢచారులను సకల అనర్థాలను వ్రేళ్లతో సహా పెకలించివేయాలనే ఉద్దేశంతో ఉద్భవించిన 'వూషాన్' ఉద్యమం జయప్రదమైన కృషిని నిర్వహించాయి. ఈ ఉద్యమాలు రెండూ, కార్మికవర్గ నాయకత్వాన్ని బలమైన శక్తిగా మార్చగలిగాయి. రాజకీయ, ఆర్థిక, రంగాలలో సిద్ధాంతాలను పునీతం చేయడంతో, సామాజిక నైతిక శక్తిని పునరుద్ధరించగలిగాయి.'

ప్రజల అనుభవాలు-విజయాలు

సాంఘిక సంస్కరణలతోపాటు జాతీయ ఆర్థికస్థితి, ధనాదాయము రెండూ బాగుపడ్డాయి. ప్రభుత్వ ఆర్థిక స్థాయి అభివృద్ధి కాజొచ్చింది రివెన్యూ ఖర్చు వెచ్చాలు జాగ్రత్తతో నిర్వహింపబడుతూ సంక్షోభ నుంచి తప్పించబడినవి. వస్తువు ధరలు ఒక స్థాయిలో స్థిరీకరింపబడ్డాయి. పారిశ్రామిక వ్యావసాయిక ఉత్పత్తి పెరిగింది. యుద్ధానికి పూర్వంకంటె కూడా అధికంగా ఈ సంపదల ఉత్పత్తి అధికమవుతుంది. ఆర్థికరంగంలో తానాశించిన గడువు కంటె ముందుగానే తానను కొన్నదాని కంటే అధికంగానే చైనాదేశం పురోగమించింది. ప్రజలుసాధించిన ఈవిజయాలన్నీ చైనా చరిత్రలో అమోఘమైనవి. దేశపరిస్థితులలోగల అస్తవ్యస్తతతొలగి పరిస్థితులొక పరిపక్వదశకువచ్చి దేశములో జనరల్ ఎన్నికలు కామన్ ప్రోగ్రామ్ ప్రకారం జరపటానికిదోహదము చేస్తున్నవి. అటూ యిటూ మార్పు చెందే సంధి యుగంలో చైనా ప్రజలు ప్రజాస్వామిక ఎన్నికలలో ఎంతో అనుభవాన్ని సముపార్జించుకున్నారు. 13,687,000 సభ్యులుగల ప్రజా ప్రతినిధుల సమావేశాలు గత మూడు సంవత్సరాలలోను జరిగి, 80% వరకూ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో, ప్రజాసభలకు, స్థానిక ప్రజాసంస్థలకు ప్రతినిధులుగా ఎన్నుకోబడ్డారు. 19 రాష్ట్రాలలో ప్రజా ప్రతినిధులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. 486 కౌంటీలు, 86 పురపాలకసంఘాలు ఎన్నుకోబడ్డాయి. అనేక తరహాలుగా జరిగిన స్థానిక ప్రజా సమావేశాలలో ప్రతినిధులు ఎన్నుకోబడ్డారు కొన్ని గ్రామాలతో ఒక కూటమిగా పరిపాలనకోసం ఏర్పరుపబడిన 280,000 హేసాంగ్‌లు దక్షతతో తమ పనిని నిర్వహిస్తూ వచ్చాయి.

హేసాంగ్‌లు కొన్నిగ్రామాల సమాఖ్యపై అధికార బాధ్యతలను స్వీకరించే రైతులచేత ఎన్నుకోబడిన ప్రతినిధుల సంఘాలు.

చైనా దేశంలో ఎన్నికల అనుభవాన్ని ప్రజలు గడించడమే గాక, పరిపాలనా వ్యవహారాలను దక్షతతో నెరవేర్చగల అనుభవాన్ని సంపాదించుకొన్నారు.

దేశ పునర్నిర్మాణానికి ప్రజల ముందంజ

కమ్యూనిస్టుపార్టీ ప్రతిపాదించిన తీర్మానాన్ని అనుసరించి అఖిలచైనా ప్రజా కాంగ్రెస్, స్థానిక ప్రజా కాంగ్రెస్‌ల సమావేశంజరుగబోతున్నది. ఈతీర్మానం ప్రజలకెంతో ఆనందాన్ని, ఉత్సాహాన్ని కలిగించడమే గాక, సరియైన కాలంలో పరిస్థితులలో అనుకూలంగా ఎన్నికలు నిర్వహింపబడుతున్నవని ప్రజలు తమ హర్షాన్ని ప్రకటించారు. చైనా దేశం తన పంచవర్ష ప్రణాళికను ప్రారంభించేటపుడు ఈ ఎన్నికలు జరగబోవడ మెంతో ముదావహం. ఈ మధ్యంతర పంచవర్ష ప్రణాళికను ఆచరణలో పెట్టేటంద్వారా జాతీయ పునర్నిర్మాణానికై, విస్తృతి ప్రజా సైతిన్యోద్భవానికై, పనిలో పట్టుదల, దీక్ష, సంకల్పం ప్రజలకు కలిగింది. అందుకుగాను ఇంకా మనం ప్రజా చైతన్యాన్ని ద్విగుణీకృతోత్సాహంతో ప్రజ్వలింప చేయాలి. మన దేశంలో నిర్మాణ కార్యక్రమ అనుసరణతోబాటు, అమెరికన్ దురాక్రమణను ఎదిరిస్తూ, కొరియా దేశభక్తులకు సహాయపడాలి. 53 ఫిబ్రవరి 4 వ తేదీన జరిగిన చైనా ప్రజారాజకీయ సలహా సంఘ సమావేశంలో ప్రధానమంత్రి చౌ-ఎన్-లై ప్రసంగం మనం జ్ఞప్తికి తెచ్చుకోవాలి. "చైనా దేశ పునర్నిర్మాణానికీ, చైనా ప్రజల అభివృద్ధికీ నిరోధకంగా పరిణమిస్తున్న సామ్రాజ్యవాద శక్తులకు వ్యతిరేకంగా మనం తీవ్ర ప్రతిఘటన చేయవలసి వుంటుంది." చైనా దేశాన్ని తమ గుప్పెట వుంచుకుందామని ప్రయత్నించే ఏ సామ్రాజ్యవాదశక్తినయినా సరే ఓడించేందుకు, చైనా దేశ అభివృద్ధికై తలపెట్టబడిన నిర్మాణాత్మక పథకాలను ఫలవంతం చేసేటందుకు ప్రజలచేత ఎన్నుకోబడిన సంఘాలను అధికార సంస్థలను, ప్రభుత్వాలను మనం ఎంతో బలపరచి, వాటిని పటిష్టవంతం చేయవలసి వుంది. ఈ కార్యక్రమమంతా విదేశాల విస్తృత ప్రజాస్వామిక పద్ధతులలో నిర్వహింపబడాలి.

సమైక్య సుసంఘటిత ప్రజాసంస్థ

విశాల ప్రాతిపదికపై వయోజన వోటింగుపై యీ ఎన్నికలు జరిగిన తరువాత, చైనాప్రభుత్వ అధ్యక్షుడు మావో నుడివినట్లు యింకా సమైక్యం చేయబడుతుంది. "ప్రజా కాంగ్రెస్ ప్రాతిపదికపై జరిగే ఈ జనరల్ ఎన్నికలతో చైనాలోగల వివిధ జాతీయతలు, ప్రజాస్వామికవర్గాలు, ప్రజాస్వామిక పక్షాలు, ప్రజాసంస్థలు మొత్తం చైనాదేశస్థుల అభ్యుదయం కోసమై, సుసంఘటితమైన ప్రజా ప్రభుత్వం అధికతర బలాన్నీ, శక్తినీ పొందగలుగుతుంది." అఖిలచైనా ప్రజా కాంగ్రెస్ సమావేశానంతరం చైనీస్ పీపుల్సు పాలిటికల్ కన్‌సల్టేటివ్ కాన్ఫరెన్సు ఒక సంస్థగా నిలిచి వుంటుంది. అంతటితో దీని అస్తిత్వం తొలగిపోక, ప్రజల ప్రజాస్వామిక యునైటెడ్ ఫ్రంట్‌కు ఇది ఒక సంస్థగా వుంటుంది. అయితే, యీ సంస్థ, అఖిలచైనా ప్రజాకాంగ్రెస్ వహిస్తున్న అధికారాలను పనులను, మాత్రం తాను నిర్వర్తించను, అలా వహించే అవసరం కూడా లేదు. అదేవిధంగా రాజ్యాంగచట్టం ఆమోదింపబడిన తదుపరి, కామన్ ప్రోగ్రామ్ తనవిధంగా మార్పులు చేయబడుతుంది. నూతన పరిస్థితుల కనుగుణ్యంగా సవరించబడుతుంది.

ప్రపంచ ప్రజాస్వామ్యానికీ-శాంతికి దోహదపడే విధానం

ప్రజా కాంగ్రెస్ ఎన్నికలు, సమావేశం, అన్ని స్థాయిలలో వున్న ప్రజా ప్రభుత్వాలకు ఎన్నుకోగలవు. ఈ సమావేశాలు, ఎన్నికలు, చైనా ప్రజల రాజకీయ జీవితంలో ఎంతో అభ్యుదయకరమైనవి; దీనిపైపడే అంతర్జాతీయ ప్రభావం ఎంతో దూరంగా వుండగలదు. చైనా ప్రజలు తమ భవిష్యత్‌కు తామే అధినేతలుగా పై కార్యక్రమాచరణతో పురోగమిస్తూ నూతన బలాన్ని, తేజస్సునూ పొందగలరు. ప్రపంచ శాంతి ఉద్యమానికీ, ప్రపంచ ప్రజాస్వామ్యానికీ, ఎంతో దోహదం చేస్తూ బలపర్చగలరు. ఇదివరకు ఏర్పడిన చైనాప్రజాస్వామిక ప్రభుత్వ అభివృద్ధిని, కొత్తగా అమెరికాలో ఏర్పడిన "కోటీశ్వరులకోసం, కోటీశ్వరుల చేత, కోటీశ్వరులతో కూడిన" ప్రభుత్వ విధానాన్ని ఈ రండిటిని సరిపోల్చి చూసుకుని ప్రపంచ ప్రజలు ఎన్నో గుణపాఠాలను, అనుభవాలను సంపాదించుకోగలరు.

పైకి వెల్లడవుతున్న మన సైనిక రహస్యాలు

పార్లమెంటులో శ్రీ నెహ్రూ ప్రసంగం

ప్రధాని నెహ్రూ, తనపై నూతనంగా వేసుకున్న దేశ రక్షణశాఖామంత్రి బాధ్యతలతో, గతవారం పార్లమెంటులో బడ్జెటుపై జరిగిన చర్చలలో పాల్గొంటూ 'సైనిక శాస్త్రపద్ధతులపై' ఒక 'అతి తెలివైన' ప్రసంగం చేశారు. నాటో జంగిస్ ఖాన్, బాబరు మొదలు, నేటిజాన్ కంపెనీ, సైంటిఫిక్ యుద్ధ విధానాల నరకుంగల చరిత్ర అద్యంతాలను శ్రీ నెహ్రూ పరిశీలించి, కొన్ని అమూల్యాభిప్రాయాలను వ్యక్తంచేశారు. నెహ్రూ ప్రసంగం జాగ్రత్తగా చదివిన పాఠకులకు అయిన ప్రసంగంలోని మంచిచెడ్డలు బోధపడగలవు.

దేశ రక్షణకు టెక్నాలజీ అత్యంత ప్రధానమైనదని శ్రీ నెహ్రూ పేర్కొంటూ, అందుకుగాను ఉత్తమోత్తమ ఆయుధాలను మనం ఉత్పత్తి చేసుకోవలసి వుంటుందని వివరించారు. బడ్జెటుపై ప్రసంగిస్తూ యించుమించు శాసనాక ప్రతిపక్ష సభ్యునివలె వ్యవహరించినాడు; చూడండి ఈ క్రింది నెహ్రూ ప్రసంగం: "ఆధునిక పరికరాలను యంత్రసామగ్రిని మనం విదేశాలనుంచి, దిగుమతి చేసుకునే బదులు, పారిశ్రామికంగా, వైజ్ఞానికంగా మన దేశం అభివృద్ధి అయ్యేందుకు, మనకుగలఅన్ని అవకాశాలనూ వినియోగించుకోవటం ఎంతో మంచిది; శ్రేయస్కరం."

నోరు మాటలు తీపి తిండిచేదు చేయి బరిణక్కంప!

శ్రేయస్కరం కాదన్న దెవరు? మన దేశ పారిశ్రామికాభివృద్ధికి మనకుగల అన్ని అవకాశాలను వినియోగించుకోవాలనీ, విదేశాలపై ఆధారపడ్డం శ్రేయస్కరం కాదనీ, ప్రతిపక్ష సభ్యులు పదే పదే చెబుతూనే వస్తున్నారు. మన దేశంలోగల అవకాశాలను జారవిడిచి, ములగచెట్ల వంటి విదేశాలపై కూర్చోడ మెంటుకని, ఇది తగునా అని ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నిస్తూనే వున్నారు. ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వాన్ని తనను అడగవలసిన ప్రశ్నలను నెహ్రూ ప్రతిపక్ష సభ్యులను అడుగుతున్నారు. "మనదేశంలోగల అన్ని అవకాశాలను వినియోగించుకోవాలి; పై దేశాలపై ఆధారపటడం శ్రేయోదాయకం కాదు." నెహ్రూవారి ఎంతటి తీపి మాటలు! వింటే నోరు ఊరుతున్నది. తింటే చేదుగా వుంటుంది కాని! ఈ తీపి మాటలు ఇటీవల ప్రభుత్వం గావించిన అసహ్యకరమైన దేశ శ్రేయస్సుకు భంగకరమైన అనేక చర్యలకు "పంచదార పూతలను" పేడుతున్నవి. నెహ్రూ అభిమాన పాత్రమయిన పరదానాటునఘాటాలో మెల్లమెల్లగా సాగుతున్న పంచవర్ష ప్రణాళిక ముసుగును జాగ్రత్తగా తీసి పరికిస్తే, మనదేశం పారిశ్రామికంగా ఎంత త్వరలో అభివృద్ధిగావలసి వుంటుందో విదితమౌతూంది.

ఎవరైనా బిడియపడతారేమో!

మన దేశరక్షణకై బడ్జెటులో కేటాయించబడిన మొత్తం 48 సం॥ లో 146 కోట్లు; ఈ మొత్తం 55సం॥లో 200 కోట్లుగా మారింది, అంటే 54 కోట్ల రూపాయలహెచ్చు, ఈ మొత్తం సొమ్ముతో దేశరక్షణ పకడ్బందీగా నిర్మింపబడగలవని ఎవరైనా ఆశించవచ్చు! కాని ఆ ఆశలకు ఎవరికీ అవకాశంలేకుండా నెహ్రూ ప్రభుత్వం చేసింది! ఇదివరకు బ్రిటిష్ వారు పోతూ పోతూ విడిచిన ఆర్డినెన్సుడిపోలు, చిన్న ఫ్యాక్టరీలు తప్ప నెహ్రూ తనకు తాంతనే సెలకొల్పిన దేశరక్షణ ఏమిటో ఆయనే చెప్పవలసి వుంటుంది. బ్రిటన్ నుండి మనం కొనుక్కున్న యుద్ధనావలు, ఎందుకూ కొరగాని, జీపులు, జట్ విమానాలు, వీటి వలన మన జాతీయ ఆదాయంలోని ఎంత ధనం నిష్కారణంగా బూడిదలో పోసిన పన్నీరయిందో, దేశంలో అందరకూ తెలుసు. పరదేశాలపై అన్నిటికీ ఆధారపడుతూ మన దేశపారిశ్రామిక పురోగతికి ఏ విధంగానూ దోహదంచేయని విధానాల ననుసరిస్తూ, అమేమీ జరగనట్లు, జరిగినా తనకొంపేమీ మునగనట్లు నెహ్రూ ప్రసంగిస్తున్నాడు. ప్రసంగంలో పైపెచ్చు ఊరుకోక మనదేశరక్షణకై పారిశ్రామిక అభివృద్ధికై మనకు గల అవకాశాలన్నీ వినియోగించుకోవాలనీ, ఇతరులపై ఆధారపడరాదనీ, సుభాషితాలను వెదజల్లుతున్నాడు. తలుచుకుంటే ఎవరైనా బిడియపడతారే!

మన సంపదంతా అయివేజు

మన భారతదేశ రక్షణ కుపయుక్తమయ్యే ప్రధాన కీలక స్థానాలను, అవకాశాలను, అన్నింటినీ విదేశాలకు అయివేజు చూపించి స్వాధీనతనఖాయిచ్చినట్లు ఒడంబడికలు చేసుకుని, వాటి విషయమై ఎన్ని ప్రశ్నలు పార్లమెంటులో అడిగినా సరియైన సమాధానం చెప్పక కూర్చున్న నెహ్రూ ఇప్పుడు దేశరక్షణ, పరిశ్రమాభివృద్ధి, విదేశాలపై ఆధారపడకుండా వుండడం, స్వశక్తిపై ఆధారపడ్డం, ఇత్యాదులతో గరుడపురాణం చదువుతున్నాడు! అతి ప్రధాన ముడిపదార్థాలన్నింటినీ అమెరికన్ సామ్రాజ్యవాదులు కొండచిలువ నోరు తెరచి కబళిస్తూనేవున్నారు ఒకవంక. మరొకవంక దేశరక్షణకూ, సైనికబలానికీ అతి ముఖ్యమైన నూనెగనులను అమెరికన్ కంపెనీలు త్రాగి తందనాలాడడానికి అడుగు పెట్టినవని, తనదేశ స్వాతంత్ర్యానికి భంగకరంగా ప్రవర్తిస్తున్నవని బర్మాప్రభుత్వం, మిత్రరాజ్యసమితికి ఫిర్యాదుచేసింది బర్మాలో కొమింటాంగ్ సైన్యం దిగి, బర్మానుండి చైనాపైకి లంఘించి చైనా స్వాతంత్ర్యాన్ని హరించాలని కొమింటాంగు ప్రయత్నం ఇందుకుగాను అవసరమైన ప్రోద్బలం, సహాయం అమెరికన్ ప్రభుత్వం, శంకరగిరి మాన్యాలు పట్టిన కొమింటాంగ్‌కు అందిస్తున్నది ఈ కుట్రలో బర్మా ఒక ఆయుధంగా ఉపయోగ పడాలని అమెరికన్‌ల ఆశ! ఈ ప్రయత్నం ఆసియా రాజ్యాలకు ఎంతో ప్రమాదం, ఈ కుట్రలో ఆసియా దేశాలస్వాతంత్ర్యానికెంతో ముప్పు కలుగ బోతున్నది ఆసియా దేశప్రజల శాంతికి, అభ్యుదయానికి, స్వాతంత్ర్యానికి ఎంతో విపరీత ప్రమాదంగా పరిణమించిన అమెరికన్ ప్రభుత్వ కుట్రలు రాను రాను తగ్గడానికి మారు, రూపుచ్చి పోతూనే వున్నవి. బర్మాపై జరుగుతున్న ఈ కుట్రలో వాషింగ్‌టన్ ప్రత్యక్షంగా పాల్గొంటున్నది తనదేశ భూభాగంపై కొమింటాంగ్ సైనికులు దిగడానికి వాషింగ్‌టన్ కారణమని బర్మా ప్రభుత్వం స్పష్టంగా చెపుతున్నది ప్రభుత్వ ప్రతినిధి యిలా పేర్కొన్నాడు "అమెరికన్‌లు జోక్యం కలిగించుకొని కొమింటాంగ్ సైన్యాలకు సహాయం చేస్తున్నారని, వారి సహాయ కారణంగా బర్మాపై కొమింగ్‌టాంగ్ సైన్యాలు దిగుతున్నవని, అమెరికన్ ప్రభుత్వానికి వివరాలతో సహా తెలియజేయబడినా, అమెరికన్ ప్రభుత్వం విని ఊరుకొన్నది" "బర్మా ప్రభుత్వం తాను యింతవరకూ పొందుతున్న అమెరికన్ సాంకేతిక సహాయం ఇకముందు అనవసరమని తీర్మానించుకుంది కారణాలను ప్రభుత్వ ప్రకటనయే పేర్కొంటున్నది బర్మా ప్రభుత్వ స్వేచ్ఛకిది ప్రమాదకరంగా కనిపిస్తున్నది. దీనిని మానుకుంటే లేనిపోని మహామాటలకు, ఇబ్బందులకు కష్టాలకు గురికాకుండా, బర్మా స్వాతంత్ర్యాన్ని హరింప జూచేవారిని బహిరంగంగా పేర్కొన వచ్చును?" ఇంతవరకూ అనుభవించిన అమెరికన్‌ల సహాయం పొందిన బర్మా ఈ విధంగా ప్రకటిస్తే, మన భారతదేశ ప్రధాని "అమెరికన్ సాంకేతిక సహాయం" మన దేశ భవిష్యత్‌కు, స్వాతంత్ర్యానికి భంగకరం కాదని ప్రకటించాడు, బర్మా ప్రధాని ఖాకిన్ నూ అనుభవం భారత ప్రధానికి కనువిప్పు చేయగలదు!

ఒకప్పటి కాంగ్రెస్

బ్రిటన్‌లో మన హైకమీషనర్ బాలసాహెబ్ ఖేర్, ఈ మధ్య అక్స్‌ఫర్డులో ప్రసంగిస్తూ భారతదేశం కామన్వెల్త్‌లో వుండడం మహా శేషగ్గా వుంది బొమ్మన్నాడు, "శాంతి వాంఛను వివిధ దేశాలలో ప్రచారం చేయడానికి, భారతదేశానికి గల శాంతి వాంఛ ఆదేశాన్ని కామన్వెల్తు బంధనాలలో వుంచేందుకు తోడ్పడ్డాయి" ఒకప్పుడు కాంగ్రెస్‌లో నెహ్రూ నాయకత్వం మరొకవిధంగా వుండేది సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ఏ దేశమైనాసరే, తన స్వాతంత్ర్యాన్ని పొందేటందుకు చేస్తున్న కృషిలో ఆనాటి కాంగ్రెస్ సానుభూతిని సహాయాన్ని అందిచ్చేది ఆఫ్రికాలో, చైనాలలో ఈ పైభరి యిదివరకు ప్రదర్శింపబడింది స్పెయిన్ యుద్ధభూములలో కాంగ్రెస్ వైద్య దళం పంపబడింది ఇప్పుడుస్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న ఇతరదేశాలవారి ప్రస్తావనయే, కాంగ్రెస్ వర్గాలకు వినిపించదు

ప్రధాని నెహ్రూ చేస్తున్న పార్లమెంటు ప్రసంగాలు యూరోపియన్ రాజ్యాల కనువుగ వినిపిస్తున్నవి విదేశాలలో వున్న ప్రభుత్వం ప్రతినిధులు సామ్రాజ్యవాదులకు సహాయపడేట్టు ప్రసంగాలను కావిస్తున్నారు. వారు పొగుడుతున్న వారి దృక్పథం మారిందనికాదు. ఈ స్తోత్రాలు! ఒకవంక ఖేర్ మహాశయుడు బ్రిటిష్ ప్రభుత్వాన్ని యిలా ప్రశంసిస్తున్నాడో లేదో, మరొకవంక మలయాలో ఆనాడే

(మిగతా 6 వ పేజీలో)

3 రోజులలో గుణము గ్యారంటీ.

సెక్సూన్

శుక్లనష్టము, స్వప్న స్కలనము, శీఘ్రస్కలనము, నపుంసకత్వము, నరముల నిస్సత్తువ, గుండెదడ, మొదలగు వానిని పోగొట్టి ధాతుపుష్టిని, పుంస్త్వర్వమును, దాంపత్య సుఖమును కలుగజేయును.

30 బిళ్ళల వీసా 3—0—0

(పోస్టేజి ప్రత్యేకం)

దుర్గా ఫార్మసీ, అనకాపల్లి

చైనా ప్రజలు కన్నకలల కొక వాస్తవిక రూపం

ఈ సంవత్సరమే దేశ వ్యాపితసాధారణఎన్నికలు

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన అమెరికన్ సామ్రాజ్యవాదులతోను కొమింటాంగ్ ప్రభుత్వంతోను, తీవ్రపోరాటం గావించి, తమ మాతృదేశ బంధవిముక్తిని కావించి, స్వాతంత్ర్యాన్ని నూత్న ప్రజాస్వామిక పరిపాలనను సాధించిన నవ చైనా ప్రజలు, ఈ సంవత్సరం, దేశంలో జరగబోయే సాధారణ ఎన్నికలలో పాల్గొని చరిత్రాత్మక జాతీయ నిర్మాణాన్ని నిర్వహించ బోతున్నారు

ఈ సంవత్సరం చైనాలోని వివిధ ప్రాంతాలలోను, లోకల్ ఏ ఫుల్సు కాంగ్రెసుకు సర్వసాధారణ ఎన్నికలు జరుగబోతున్నవి అత్యంత ప్రధాన రాజ్యాంగ యంత్రమైన అఖిల చైనా ప్రజాకాంగ్రెసు ప్రాతిపదికపై దాని ఎన్నికలు, స్థానిక ఎన్నికల తదనంతరం జరుపబడతాయి ఈ కాంగ్రెసు ఒక రాజ్యాంగ చట్టాన్ని రూపొందించగలదు జాతీయ నిర్మాణ దృష్ట్యా ప్రథమ పంచవర్ష ప్రణాళికను తయారుచేసి, సెంట్రల్ ఫీపుల్సు గవర్నమెంటుకు నూతన ఎన్నికలను జరిపస్తుంది సెంట్రల్ ఏ ఫుల్సు గవర్నమెంటు కౌన్సిల్ జనవరి 13 న మావో అధ్యక్షతను సమావేశమైనపుడు పై నిర్ణయాలను అమలులోపెట్ట నిశ్చయింపబడింది

ఏభై ఎళ్ళ ప్రజల కలలు

కేంద్ర ప్రజా ప్రభుత్వ కౌన్సిల్ అంగీకరించి ఆమోదించిన ఈ తీర్మానములో, చైనా ప్రజలు గత అర్ధశతాబ్దం నుండి ఏ ఆదర్శాలకోసం, ఏ ఆశయాలకోసం, కలలు కంటూ వచ్చారో అందుకై పోరాటాలను నడిపారో, ఆ కార్యక్రమాలను దిగ్విజయంగా ఆచరణలో పెట్టటందుకై తగు ఏర్పాటులు కావింపబడినవి

మంచూ రాజవంశం చైనాను పరిపాలిస్తున్న రోజులలోనే, అంటే ఏభై సంవత్సరాలకు పూర్వమే, ప్రజాస్వామిక రాజ్యాంగశాసనం రచియింపబడి అమలులో పెట్టబడెననే ఆందోళన, ఒక ఉద్యమం, చైనా ప్రజానీకంలో బయలుదేరింది ఆ రోజులలో మంచూ పరిపాలన, రాజ్యాంగయంత్రం అనేక సామ్రాజ్యవాదశక్తుల, దురాక్రమణకు లొంగిపోతూ, క్షీణించి కావడమారంభించింది ప్రజాస్వామిక రాజ్యాంగ చట్టం రచింపబడాలనే నాటి ఉద్యమంలో రెండు పరస్పర విరుద్ధ ధోరణులు ప్రబలంగా వుండేవి. అప్పుడప్పుడు ఈ రెండు ధోరణులు ఈ ఉద్యమంలో స్పష్టంగా పొడచూపేవి. ఒకే ధోరణివారు సంస్కరణవాదులు. చైనా దేశాన్ని తమ ఆధిపత్యం క్రిందకు తెచ్చుకోవాలని ప్రయత్నించే విదేశీ సామ్రాజ్యవాద శక్తులతో తమ దేశంలోని అగ్ర గ్యాండ వర్గాలతో ధృఢతర స్నేహాన్ని వాంఛిస్తూ, బయటకు మాత్రం ఈ సంస్కరణవాదులు, ప్రజాస్వామ్యం, రాజ్యాంగచట్ట రచన అనే ముసుగును ధరించేవారు

విప్లవవాద దొరలు

ఈ ఉద్యమంలోని రెండవది ఎగ్జవ వాద్యోరణ. చైనాదేశాన్ని తమ గుప్పిటలో పులుచుకోవాలని ప్రయత్నించే విదేశీక సామ్రాజ్యవాదులను, తమ ఆధిపత్యం ఏదుత్రాంపడలనీయరాదని ప్రయత్నించే చైనాలోని ఫ్యూడల్ వర్గాల పరిపాలనను, ప్రజావిప్లవంద్వారా సమూలంగా నాశనంచేసి, తుడిచిపెట్టి, సర్వసాధారణ ప్రజా ఎన్నికలతో వాస్తవమైన ప్రజాస్వామిక రాజ్యాంగ వర్గాన్ని తుడిచిపెట్టి కార్యక్రమ మారంభమయింది. అమెరికన్ దురాక్రమణను ప్రతిఘటింపబడంతోనూ, కొరియా దేశభక్తులకు సహాయమందించడంలోనూ సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజా ఉద్యమంలో ఒక నూతనశక్తి ఉద్రేకం, జనించటంతో ప్రజలలో దేశభక్తి వెల్లివిరిసింది. తమ పోరాటాలలో ప్రజలు నూతన పాఠాలను నేర్చుకోగలిగారు. చైనాలో యింకా మిగిలివున్న పాత్రాజ్యవాద ప్రభావాలను అవరోధకశక్తులను ప్రాతిపదికలో తుడిచిపెట్టడం జరిగింది. ప్రభుత్వ యంత్రాంగంలో, ప్రజాసంస్థలలో; నిరంకుశత్వ ధోరణికి, దుర్వ్యయాన్ని అసమర్థతను, అవినీతిని సమూలంగా నాశనం చేయాలనే ఆశయంతో బయలుదేరిన శాన్‌ఫాన్ ఉద్యమం, వ్యక్తిగత వ్యాపారసంస్థలలో, వాణిజ్య సంస్థలలో, వుండే అవినీతిని, లంచగొండితనాన్ని పన్నులను ఎగవేసే విధానాన్ని ప్రభుత్వ సొత్తును కాజేసే యత్నాలను, వస్తువులరహస్యంగా చేరవేసే ప్రయత్నాలను మార్కెట్ స్పెక్యులేషన్ కోసం సమాచారం సేకరించడానికై వ్యాపార సంస్థలు నెలకొల్పిన గూఢచారులను సకల అనర్థాలను వ్రేళ్లతో సహా పెకలించివేయాలనే ఉద్దేశంతో ఉద్భవించిన 'వూషాన్' ఉద్యమం జయప్రదమైన కృషిని నిర్వహించాయి. ఈ ఉద్యమాలు రెండూ, కార్మికవర్గ నాయకత్వాన్ని బలమైన శక్తిగా మార్చగలిగాయి. రాజకీయ, ఆర్థిక, రంగాలలో సిద్ధాంతాలను పునీతం చేయడంతో, సామాజిక నైతిక శక్తిని పునరుద్ధరించగలిగాయి.'

ప్రజల అనుభవాలు-విజయాలు

సాంఘిక సంస్కరణలతోపాటు జాతీయ ఆర్థికస్థితి, ధనాదాయము రెండూ బాగుపడ్డాయి. ప్రభుత్వ ఆర్థిక స్థాయి అభివృద్ధి కాజొచ్చింది రివెన్

ఇండియాలో అమెరికన్ గూఢచారుల వలయం

అనేక సంస్థల తరఫున పరిశీలకుల పర్యటనలు

కీలక ప్రాంతాలలో రహస్యాల సేకరణ

పైకి భారతీయ ప్రయోజనాలకోసం అన్నట్లు నటిస్తూ మన దేశానికి సంబంధించిన సమస్తమైన భోగట్టా సంపాదించడానికి రకరకాలైన సంస్థల తరఫున భారత దేశంలో పర్యటన చేసే అమెరికన్ గూఢచారుల కార్యకలాపాలన్నీ యీ వ్యాసంలో వివరింపబడ్డాయి. ఈ మధ్య శ్రీ ఎల్. నటరాజన్ రచించిన "భారత దేశంపై అమెరికా నీడలు" అనే గ్రంథంలోని కొన్ని భాగాల ఆధారంతో యీ వ్యాసం వ్రాయబడింది

అమెరికాలో అన్ని ముఖ్యప్రభుత్వ శాఖలు- రక్షణ, వ్యాపారి, వ్యవసాయ, ఆర్థిక, న్యాయ శాఖల - విదేశాలతో సంబంధాన్ని కలిగి యున్నాయి. వాటి కార్యకలాపాలు అనుమానించదగ్గవి వాటన్నింటిని కేంద్ర గూఢచారులశాఖ సమన్వయిస్తుంది అంతేగాదు ఒక ప్రభుత్వశాఖ తన కర్తవ్య నిర్వహణలో అశ్రద్ధ చూపినట్లయితే దానిపై ఒత్తిడి తేవడానికి యీ శాఖకు అధికారం ఉంది అనేక విదేశ గూఢచారుల సంస్థలతో కూడా దీనికి దగ్గర సంబంధం ఉంది

ఈ గూఢచారుల సంస్థ ప్రపంచంలోని అనేక దేశాలనుంచి సైనిక రహస్యాలు, ఆర్థిక పరిస్థితికి సంబంధించిన వివరాలు, ప్రజాసంస్థల కార్యక్రమం, వివిధ సమస్యల యెడ వాటివైఖరి, ప్రజాజీవితంలో ప్రముఖ వ్యక్తులపాత్ర- మొదలైన విషయాలపై ఎలప్పుడూ సమాచారం సేకరిస్తూ ఉంటుంది

రహస్య వేషాలు

ఈ శాఖకు విదేశాంగ కార్యాలయోద్యోగులు పట్టుకొమ్మ అనేకమంది అమెరికన్లు రకరకాలైన సంస్థల తరఫున ప్రత్యేకకమిషన్లలో సభ్యులుగా చేరిఅంతర్జాతీయ సమావేశాలకు ప్రతినిదులుగా వెళ్ళడం, యాత్రీకులుగా, రచయితలుగా, పత్రికా విలేఖరులుగా, వేటగాండ్రుగా అనేక దేశాల్లో సంచారం జేయటం పరిపాటి ఇట్టివారందరితోను ఈ శాఖకు సంబంధాలుఉంటాయి.

భారత దేశంలో అమెరికన్ రాయబార కార్యాలయోద్యోగుల బృందం 1948 లో 15 గురుండే, 1951 డిసెంబరు నాటికి 102 గురుండేవారు ఇలాగే పాకిస్తాన్‌లో వీరి సంఖ్య 22 నుంచి 46 వరకు పెరిగింది 1951 మధ్య భాగంలో అమెరికన్ విద్యావిషయిక, పరస్పర సహకార సంస్థ తరఫున భారతదేశంలో 49 మంది అమెరికన్లు నియమింపబడ్డారు వీరి సహాయం చేసేందుకు 397 గురు భారతీయులు రిక్రూట్ చేసుకోబడ్డారు

ఈ మధ్య ఇండియా - అమెరికాల మధ్య ఆర్థిక సహకార ఒడంబడిక జరిగినప్పుడు 43 గురు అమెరికన్ నిపుణులు రెండు వారాల్లో మనదేశానికి దిగారు వారి పేర్లు పత్రికల్లో ప్రకటింపబడ్డాయి

వీరుగాక అనేకమంది అమెరికన్ పౌరులు ప్రేక్షకులుగా మనదేశంలో వున్నారు 1950 ఫిబ్రవరి 24 వ తేదీ నాటికి 3497 గురు అమెరికన్ ప్రేక్షకులు మనదేశంలో ఉన్నట్లు భారత ప్రభుత్వం ప్రకటించింది 1950 లో మొత్తం 3892 మంది అమెరికన్ యాత్రికులకు ప్రవేశ అనుమతి పత్రాలీయబడ్డాయి ఈ సంఖ్య ఐరోపా ఖండంలో అమెరికన్ యాత్రికులసంఖ్యను మించింది

వీరందరితోబాటు సైనికనిపుణులు, కార్మిక ప్రతినిధులు, వ్యవసాయోద్యోగులు, సాంఘిక సేవాసమితుల కార్యకర్తలు చాలమంది మన దేశానికి వస్తున్నారు వీరందరికీ విదేశ ప్రభుత్వ ప్రతినిధులకుండే హోదాకంటె పెద్ద హోదా ఉంది. వీరంతా రాష్ట్రప్రభుత్వాల అధినేతలతోను, పత్రికా రచయితలతోను, పెద్ద వ్యాపారస్తులతోను, విద్యావేత్తలతోను సంబంధాలు పెట్టుకొంటున్నారు.

అమెరికన్ యాత్రీకుల విషయం ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం ఉంది వీరు పత్రికా విలేఖరులు, విద్యార్థి దళాలు మొదలైన అనేక పేర్లతో దేశమంతా సంచారం చేస్తున్నారు అత్యంత కీలకమైన సరిహద్దు ప్రాంతాల్లో కూడ వీరు పర్యటిస్తున్నారు

ఒక్క మాటలో చెప్పాలంటే, భారత దేశంలోగాని పాకిస్తాన్‌లోగాని ఎవరో ఒక అమెరికన్‌కి తెలియకుండా ఏ పనీ జరగడంలేదు.

గూఢాచారుల కేంద్రం

అమెరికన్ రాయబార కార్యాలయమే సమాచార సేకరణకు కేంద్రంగా పనిచేస్తుంది. మన దేశంలో పూర్వం గూఢచారశాఖలో పనిచేసిన కోర్నాడ్ జెక్కార్ ఢిల్లీలోని అమెరికన్ రాయబార కార్యాలయోద్యోగులలో ముఖ్యుడు. ఈతడు 44-45 లో లీక శాఖల కార్యాలయంలో (లఫీస్ ఆవ్ స్ట్రాటిజిక్ సర్వీసెస్) ఉన్నతాధికారిగా పనిచేశాడు. ఇలాగే డరోతీ స్పెన్సర్ అనువాడు 1942 నుంచి 1945 వరకు కీలక శాఖల కార్యాలయంలో పరిశోధకుడుగా పనిచేసి 1946 నుండి 48 వరకు భారత దేశంలో మకాంపెట్టి, యిప్పుడు అమెరికన్ రాయబార కార్యాలయంలో అధికారిగా ప్రవేశించాడు.

అమెరికన్ ప్రచారశాఖ కార్యకలాపాలు, అమెరికన్ విలేఖరుల కార్యకలాపాలు గూఢచార శాఖతో సమన్వయింపబడి వున్నాయి ఉదాహరణకు రాబర్టు ప్రింబెల్ అను న్యూయార్కు-టైమ్స్ పత్రిక విలేఖరి నాలుగేండ్లుగా భారతదేశంలో ఉంటూ, అనేక మారుమూల ప్రాంతాలలో పర్యటించి వచ్చాడు. తరచు ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, కాశ్మీర్, నేపాల్ సరిహద్దులలో పర్యటిస్తూ ఉంటాడు. అక్కడికి అనేక రహస్యమార్గాల ద్వారా వచ్చే సమాచారాన్ని తాను పరిశీలిస్తూన్నట్లు అతడు చేసిన ప్రకటన స్పష్టం చేస్తూంది.

1951 చివరి రోజుల్లో ఫోర్డుకంపెనీ భారత, పాకిస్తాన్ దేశాల కార్యకలాపాలకు 40 లక్షల డాలర్లు మంజూరు చేసింది. 1952 మార్చి 28 వ తేదీని 100 మంది అమెరికనులు ఆసియా, సమీప ప్రాచ్యదేశాల పరిశోధనకై ప్రత్యేకంగా నియమింపబడ్డారు. మార్షల్ ప్లాను నిర్వాహకుడైన పాల్ జి హాఫ్‌మన్ యీ కంపెనికి అధ్యక్షుడు యూరపులో మార్షల్ ప్లాను రాయబారిగా ఉన్న మిల్టన్ కాడ్జ్ కూడ యీ కంపెనీ నిర్వహణలో ముఖ్యపాత్ర వహిస్తున్నాడు. గతంలో యుద్ధశాఖ కార్యదర్శిగా పనిచేసిన గార్డన్ గ్రే యీ బోర్డుకు సముద్రాంతర పరిశోధన శాఖకు అధ్యక్షుడు. ఈ విధంగా ఫోర్డుకంపెనీ కార్యకలాపాలు అన్నివిధాలా అమెరికా ప్రభుత్వానికి దగ్గరగా ఉన్నాయి.

గత యుద్ధంలో ఈ కాడ్జ్ అమెరికా ప్రభుత్వపు గూఢచారిగా పనిచేసి, కీలక శాఖల కార్యాలయాలలో మంచి అనుభవం సంపాదించాడు.

అమెరికన్ జాతీయ భౌగోళిక సంస్థ యీ మధ్యనే ఓక్మార్ వెంట్జల్ అను వానిని భారతదేశంలో తనశాశ్వత ప్రతినిధిగా నియమించింది. ఇతడు అనేక ముఖ్యమైన కీలక ప్రాంతాలలో ఫొటోగ్రాఫులు తీసుకొని, పరిశీలనలు ప్రారంభించాడు. ఇతనితో బాటు భారతదేశపు సరిహద్దు ప్రాంతాలలో కీలక స్థానాల పర్యవేక్షణకై మరి

శ్రీ అట్లూరి పూర్ణచంద్రరావు

కొందరు అమెరికన్లు నియమింపబడ్డారు. వీరిలో జీన్, ఫాంక్‌షార్ అనేవారు కాశ్మీర్‌కు, సోవియట్ యూనియన్‌కు మధ్యనున్న వాఖాన్ అనేప్రాంతంలో చాల రోజులు పర్యటించి, తమ అనుభవాలను ఒక వ్యాసరూపంలో తెలియజేశారు.

వీరు సోవియట్ సరిహద్దు అంతా పర్యటించి, చైనాలో భాగమైన సింకియాంగ్‌కువెళ్ళి, అక్కడనుంచి పాకిస్తాన్ ఆక్రమణక్రిందనున్న కాశ్మీర్ భూభాగానికి తిరిగివచ్చారు.

డాక్టరు రిప్లే

స్మిత్సానియన్ విద్యాలయం, యేల్ విశ్వవిద్యాలయాల ఆధ్వర్యాన 1946 లో పక్షుల సేకరణ పేరు భారతదేశానికి ఒక యాత్రాదళం వచ్చింది. దీనికి డాక్టరు రిప్లే నాయకుడు. జాతీయ భౌగోళిక సంస్థ యాజమాన్యాన వచ్చిన మరొక యాత్రా దళంతో కలిసి వీరంతా 1948 - 49 లో నేపాల్‌లోని పక్షుల, జంతువుల సేకరణ పేరుతో చాల రోజులు పర్యటన సాగించారు.

ఈ దళాలకు నాయకత్వం వహించిన డాక్టరు రిప్లే చరిత్ర చూస్తే, వీరికి కావలసింది పక్షులు, జంతువులు కాదని స్పష్టంగా తెలుసుకోవచ్చు.

డాక్టరు రిప్లే 1942 నుంచి 1945 వరకు ఆగ్నేయాసియాలో అమెరికన్ గూఢచారుల శాఖకు డైరెక్టరుగా పని చేశాడు. 1946 లో యేల్ విశ్వవిద్యాలయపు జంతు ప్రదర్శన శాలకు ప్రధానోద్యోగిగా నియమింపబడి నేపాల్ యాత్రా దళానికి నాయకత్వం వహించాడు.

ఈ యాత్రా దళాలను ఆర్గనైజు చేయడంలో ప్రముఖపాత్ర వహించిన జాతీయ భౌగోళిక సంస్థ అమెరికా ప్రభుత్వంచే నడుపబడుతూన్న అనేక రక్షణ సలహా సమితులతో దగ్గర సంబంధాన్ని కలిగియుంది.

పసిఫిక్ సంబంధాల సంస్థ

న్యూయార్కు నగరం కేంద్రంగా వున్న పసిఫిక్ సంబంధాల సంస్థకు అనేక దేశాల్లో శాఖోపశాఖలున్నాయి. ఇండియాలో కూడా దీనిశాఖ ఉంది. ఇది రాక్ఫెల్లర్ మొదలయిన అమెరికన్ గుత్తపెట్టుబడిదారుల ఆర్థికమద్దతుతో నడుస్తూంది. పైసంస్థలవలెనే ఇదికూడ అమెరికన్ పరిశోధనలకు ముఖ్యకేంద్రం. దీని ప్రధాన కార్యాలయం తనదృష్టిని అమెరికా ప్రభుత్వపు నిర్ణయాలను అమలు జరపటంలో లగ్నం చేసింది.

ఈమధ్య కొన్ని అమెరికన్ జాతీయ సంస్థలు చాంగ్-కై-షేక్‌ను విమర్శిస్తూ వ్యాసాలు ప్రకటించినందుకు "చైనా లాబీ"అను కేంద్రంనుండి కొందరు ఉద్యోగులు వాటి కార్యాలయాలపై దాడిచేశారు. వాటి రహస్య ఫైళ్ళు అనేకం పట్టుబడ్డాయి. వాటిలో ఇండియా మొదలయిన దేశాలతో జరుపుతూవచ్చిన ఉత్తరప్రత్యుత్తరాలు, రహస్య సహవేశాల నునిబ్బున దొరికాయి. దీన్ని బట్టి అమెరికాకు అనేక రహస్యాలు మన దేశంనుంచి చేరుతూన్నట్లు స్పష్టమవుతుంది.

మన ప్రభుత్వ వైఖరి

ఈ విధంగా అమెరికా ప్రభుత్వం తన గూఢచారుల ద్వారా మనదేశాన్ని గురించి సమస్త కాలయిక్ సంగతుల తేడాతో [illegible] వాడు మారాలి, పరిశోధన శాఖ పూర్తి నిర్మాణం విషయమై సంప్రతింపులు జరపడానికి ఇండియాకు వస్తున్నాడని, 1949 డిసెంబరు 15 వ తేదీ "హిందూ" పత్రికలో ప్రకటింపబడింది. 1951 జులై 31 వ తేదీని దేశీయ మంత్రివర్గ కార్యదర్శి హెచ్. వి. ఆర్. అయ్యంగార్ స్పెషల్ పోలీసు అధికారుల సమావేశంలో మాట్లాడుతూ, భారత ప్రభుత్వపు కేంద్ర గూఢచారి పరిశోధక మండలిని అమెరికన్ పరిశోధనాసమితి పద్ధతుల్లో పునర్నిర్మించాలని చెప్పాడు. భారత గూఢచారి శాఖోద్యోగులు ప్రత్యేక శిక్షణకోసం అమెరికాకు పంపబడుతున్నారు.

బ్రిటిష్, అమెరికన్ భారత గూఢచారశాఖలమధ్యగల ఈసంబంధం భారత ప్రజలందరికీ సంబంధించిన విషయం. అమెరికన్లకు అనేక అధికారయుతమైన రహస్యాలు తెలుస్తున్నాయి. మన రాజకీయ, ఆర్థిక, సైనిక పరిస్థితి అమెరికా ప్రభుత్వానికి సాంగోపాంగంగా తెలిసిపోతూంది. విదేశాలతో మనం కాస్త రాజనీతితో మెలగగల అవకాశం లేకుండా పోతూంది.

స్వతంత్ర విదేశీ విధానము, ప్రభుత్వము బలపడ్డగనైన దిగా మారాలంది. ప్రజల భౌతిక జీవితాభివృద్ధికా, సాంస్కృతికమైన సోవియటు పౌరుల నైతికత్వము, చిత్తశుద్ధి, దృక్పథము, పౌరబాధ్యతలు, అభివృద్ధి చెందిన, ఫలితంగా, సోషలిస్టు న్యాయశాస్త్ర పద్ధతులు, విధానములు పరిపక్వ స్థితికి వచ్చి దేశంలో నేరాలు క్రమేపీ తగ్గిపోనున్నవి సోవియటు రష్యా, సుప్రీమ్ సోవియట్ ప్రెసీడియం, ఈ పరిస్థితులను ఆలోచించి, యిదివరకు ప్రభుత్వానికి ప్రమాదకరము గాని నేరాలను చేసినవారిని, నిర్బంధం నుండి విడుదల చేయవలెనని నిర్ణయించింది. ఈ నేరస్థులు దేశఉత్పత్తిలోను, పనులలోను పాల్గొనాలనే ఆసక్తిని కనబరిచారు. కష్టించి సక్రమంగా పని చేసి, పౌరబాధ్యతలను నిర్వర్తించాలనే చైతన్యం వీరిలో కనిపించసాగింది. కనుక వీరు సమాజాని కుపయోగకరమైన సభ్యులుగా వుండగలరని భావించబడింది.

ప్రిసీడియం డిక్రీ

సుప్రీమ్ సోవియట్ ప్రిసీడియం ఈవిధంగా డిక్రీని జారీ చేస్తున్నది. (1) దేశస్వాతంత్ర్యానికి భంగకరంకాని నేరాలను చేసి, 5 సంవత్సరాలు, 5 సంవత్సరాలలోపు శిక్ష విధింపబడిన నేరస్థులను, డిటెన్షన్‌నుండి విడుదల చేయడం(2) చట్టవిరుద్ధచర్యలను, ఆర్థిక పైనికనేరాలను కావించిన వ్యక్తులను వారి శిక్షా కాలమెంతయి నప్పటికీ విడుదలచేయడం (3) శిక్షాకాల మెంతయినప్పటికీ;డిటెన్షన్ నుండి 10 సంవత్సరాల వయస్సుగలిగిన పిల్లలుగల మహిళలను, గర్భిణీస్త్రీలను, 18 సంవత్సరాలయువకులను, 55 సంవత్సరాలకు పైబడ్డ వృద్ధులను, 50 సంవత్సరాల వయస్సుకు మించిన వృద్ధరాళ్లను, చికిత్సకు నయంకాని దీర్ఘవ్యాధులతో బాధపడుతున్నవారిని విడుదల గావించడం; (4) స్వాతంత్ర్యానికి భంగకరంగా ప్రవర్తించిన నేరానికి 5 సంవత్సరాలకు పైగా ప్రవాసశిక్ష చేయబడినవారి శిక్షాకాలం సగం తగ్గించడం, (5)ఈ డిక్రీ జారీచేయబడకముందే కోర్టులలో విచారింపబడని నేరాలను, దర్యాప్తులోవున్న ఈ క్రింది నేరవిచారణను విడిచిపుచ్చుట, (అ) ఏ నేరాలు చేస్తే పౌర స్వాతంత్ర్యం 5 సం॥ల వరకు అంతకు లోపువరకు న్యాయసూత్ర ప్రకారం తొలగించబడుతుందో ఆ నేరాలను (ఆ) ప్రస్తుతం

(మిగతా 7 వ పేజీలో)

సోవియటు ప్రజా ప్రతిక స్థానంలో అపూర్వాభివృద్ధి

నేరవృత్తి గలవారు ఆదర్శపౌరులుగా మారగల వాతావరణం ఏర్పడ్డదని వివరణ

ఖైదీలను విడుదలచేస్తూ ప్రిసీడియం ఉత్తరువు

సోవియటు ప్రభుత్వం, వివిధ తరగతుల ఖైదీలను విడుదలచేస్తూ మార్చి 27 న జారీచేసిన ఉత్తరువు పూర్తిపాఠం.

కొరియా యుద్ధ విరమణకు ఆఖరి ఆటంకం ఖైదీల మార్పిడి

సమస్యా పరిష్కారానికై చైనా, కొరియా ప్రభుత్వాల కొత్త ప్రతిపాదన

చైనా ప్రధాని చౌఎన్‌లై ప్రకటన పూర్తిపాఠం

కొరియా యుద్ధఖైదీల పరిష్కారానికి గాను ఒక కొత్త ప్రతిపాదన చేస్తూ, చైనా ప్రధాని చౌ-ఎన్-లై ఏప్రిల్ 1 న తేదీన చేసిన ప్రకటన పూర్తిపాఠం పాఠకుల సౌకర్యార్థము అందజేస్తున్నాము.

గాయపడిన, జబ్బుపడిన, ఖైదీల మార్పిడి విషయమై ఐ. రా. స. సేనాని మార్క్-క్లార్క్- ఫిబ్రవరి 22, 1953 న ఒక ప్రతిపాదన జేసాడు. ఆ ప్రతిపాదనను చైనా, కొరియా ప్రజాతంత్ర ప్రభుత్వాలు సమిష్టిగా పరిశీలించాయి. ఈ గాయపడిన ఖైదీల మార్పిడి సమస్యను, 1949 లో అంగీకరించబడిన జనీవా ప్రణాళిక, 109 వ క్లాజు ననుసరించి పరిష్కరించుకోవటం పూర్తిగా సాధ్యమని, పరిశీలనానంతరం ఈ భయ ప్రభుత్వాలు అభిప్రాయపడ్డాయి.

గాయపడిన ఖైదీలమార్పిడి విషయమై అంగీకారం కుదిరినపక్షంలో మొత్తం ఖైదీల మార్పిడి సమస్య యావత్తూ సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవటం సాధ్యమౌతుందని మా అభిప్రాయం. ఖైదీల సమస్యను యావత్తూ పరిష్కారం చేసుకొని, కొరియాలో పోరాటాన్ని విరమించి, యుద్ధవిరమణ ఒడంబడికను చేసుకోవటానికి పరిస్థితులు నేడు పరిపక్వమైనవని మేము భావిస్తున్నాము.

గనుక, ఉభయ ప్రతినిధులు వెంటనే సానుమున్ జాన్‌లో సమావేశమై, పోరాటం సాగుతుండగానే గాయపడిన ఖైదీల మార్పిడి విషయమై రాయబారాలు ప్రారంభించాలి. మొత్తం ఖైదీల సమస్యకు పరిష్కార విషయమై ప్రయత్నించాలి. ఇది మా ఉభయ ప్రభుత్వాల నిశ్చితాభిప్రాయం.

సంభాషణల చరిత్ర

సంవత్సరానికైగా కొరియాలో శాంతి సంభాషణలు జరుగుతున్నాయి. ఈసంభాషణల ఫలితంగా, ఈపాటికే కొరియా యుద్ధవిరమణకు ఒక ప్రాతిపదిక ఏర్పడ్డది. కేసాంగ్, పాన్‌మున్‌జాన్‌లలో ఇంతవరకూజరిగిన చర్చలలో, ఒక్క ఖైదీల మార్పిడి సమస్యపైన తప్ప మిగతా అన్నిసమస్యలపైనా అంగీకారం కుదిరింది.

మొట్ట మొదట యుద్ధ విరమణ సమస్య విషయమై ఆలోచిద్దాం. ఈ సమస్య ప్రపంచ ప్రజలనందరినీ ఎంతగానో ఆందోళన పరుస్తున్నది. ఈ విషయమై ఈ క్రింది ఒడంబడిక ఇదివరకే జరిగింది.

"యుద్ధవిరమణ ఒడంబడిక జరిగిన తర్వాత 12 గంటలకు ఉభయపక్షాల సేనానులు తమతమ పక్షాలలోని సైనికులందరూ పోరాటం మానివేయవలెనని ఆజ్ఞాపించాలి. ఈ ఉత్తరువును తమ సేనలలోని వివిధశాఖలు అమలు జరుపుటలో కూడా వారు మారాలి. (కొరియా యుద్ధవిరమణ ముసాయిదా ఒడంబడిక 12 వ పేరా)

ఇక రెండవ విషయం. యుద్ధవిరమణ కవసరమైన ముఖ్య మరతుల విషయమైనకూడా ఇంతకు పూర్వమే అంగీకారం కుదిరింది. యుద్ధ విరమణ సంధి అమలులోకి వచ్చిన క్షణంలో ఉభయ సైన్యాలు ఎక్కడ ఉంటారో ఆ స్థలాన్ని నిస్సైనీకరణ హద్దుగీతగా పరిగణించవలెనని ఇంతకు పూర్వమే అంగీకరించటం జరిగింది. ఆ గీత వద్ద నుండి ఉభయ సైన్యాలు, 2 కిలోమీటర్లు (అనగా 10 ఫర్లాంగులు) వెనుకకు తగ్గవలెనని, అలా వెనుకకు తగ్గగా ఉభయ సైన్యాలమధ్య ఏర్పడిన ప్రాంతాన్ని నిస్సైనీకరణ ప్రాంతంగా పరిగణించవలెనని తీర్మానించటం జరిగింది. ఈ పాటికి ఖైదీల మార్పిడి సమస్య కూడా పరిష్కారం అయిఉండేది.

ఒకపైపున పోరాటం జరుగుతున్నప్పటికీ గాయపడిన, జబ్బుపడిన ఖైదీలను జెనీవా ప్రణాళిక 109 వ క్లాజు ననుసరించి పరిష్కారం చేసుకోవటానికి

ఐ. రా. స. సేనాని ఈనాడు తన సంసిద్ధతను తెలియజేశాడు. గనుక గాయపడిన, జబ్బుపడిన ఖైదీల సమస్య సహేతుకంగా పరిష్కారమైనట్లయితే మొత్తం ఖైదీల మార్పిడి సమస్య యావత్తూ పరిష్కారం కానటం సులభసాధ్యమౌతుంది. ఇది చాలా సహజంగానూ, సామరస్యంగానూ జరిగిపోదగిన విషయం.

పరస్పరం సర్దుబాటు చేసుకునే ధోరణి ఉభయ పక్షాలలోను సత్వర యుద్ధ విరమణ జరగవలెనని హృదయపూర్వక వాంఛ. ఈ రెండు ఉంటే చాలు; ఈ సమస్య తప్పక పరిష్కారమౌతోంది.

యుద్ధ విరమణ జరిగిన వెంటనే, ఖైదీల నందరినీ జనీవా ప్రణాళిక 118వ క్లాజు ననుసరించి, మార్పిడి చేసుకోవలెనని చైనా, కొరియా ప్రభుత్వాలు మొట్టమొదట నుంచీ నాడిస్తూ వచ్చినవి. (యుద్ధవిరమణ జరిగిన వెంటనే ఖైదీల నందరినీ వారివారి స్వదేశాలకు పంపివేయాలి అని 118 వ క్లాజు నిర్దేశించుతుంది. —సం) ఇప్పటికీ, మా ఉభయ ప్రభుత్వాలు అదే అభిప్రాయాన్ని కలిగి ఉన్నవి.

రాజీ ప్రతిపాదన

ఇదివరకే, కొరియా యుద్ధ [illegible] కుదుపుచేసిన సంఘటనలు జరిగినట్లయితే వాటిని సర్దుబాటు చేసే బాధ్యత ఉభయపక్షాల్లో నియమించిన 10 మంది ఉన్నత సైనికోద్యోగుల ఉపసంఘానికి వప్పజెప్పవలెనని కూడా అంగీకరించటం జరిగింది. ఖైదీలమార్పిడికై ఏర్పడే కమిటీపైనకూడా ఈఉపసంఘానికే అధికారం ఉంటుంది.

(19, 20, 24, 25, 26 పేరాలు)

ఇంకా అనేక విషయాలపై అంగీకారం యిదివరకే కుదిరింది. ఒక తటస్థ దేశాల కమిషన్ ఏర్పాటు చేయబడాలి. చైనా-కొరియా ప్రభుత్వాలు సూచించిన పోలెండు, జెకోస్లేవేకియా ప్రభుత్వాలు నియమించే యిద్దరు ఉన్నతోద్యోగులు, ఐక్యరాజ్యసమితి సేనాని సూచించిన స్వీడెన్, స్విట్జర్లాండ్ ప్రభుత్వాల ప్రతినిధులు ఇద్దరు, మొత్తం నలుగురు ఈ తటస్థ కమిషన్‌లో సభ్యులుగా ఉంటారు. ఈ కమిషన్ ఆధ్వర్యాన, తటస్థ పర్యవేక్షక దళాలు కొన్ని ఏర్పాటు చేయబడతాయి. ఈ పర్యవేక్షక దళాలు ఉత్తరకొరియాలోని సినిజా, ఛాంగ్‌జన్, హంగ్‌నాం, మనాన్సా, సినాంజు, రేవుపట్టణాలలోను దక్షిణకొరియాలోని ఇంఛాన్, తేగూ, పూసాన్, కాంగ్‌నుంగ్, కున్సాన్ రేవుపట్టణాలలోను కచ్చీ ఇస్తుంటాయి. ఈ రేవుపట్టణాల గ్యుడా, సైనికులు, సైనికసామగ్రి దిగుమతి కాకుండా ఈ దళాలు జాగ్రత్త వహిస్తాయి.

ఈ దళాలు, నిష్పక్షపాతరహిత ప్రాంతంలోనేగాక విరమణ ఒడంబడికకు ఉల్లంఘన జరిగినట్లు తెలిస్తే ఇతర ప్రాంతాలలోకూడా ప్రత్యేక పరిశీలన జరుపవచ్చు. (36, 37, 40, 41, 42, 43 పేరాలు)

ఈ పై విషయాలు మాత్రమే గాక మరొక విషయంకూడా అంగీకరించటం జరిగింది. యుద్ధవిరమణ జరిగిన తరువాత మూడు నెలలకు ఉభయవర్గాల ప్రతినిధులతో, ఉన్నతస్థాయికి చెందిన ఒక రాజకీయసభ జరుపాలి. ఈ సమావేశము, కొరియాలోని విదేశీసేనల నిర్గమన, కొరియా సమస్య శాంతియుత పరిష్కారము - ఈ రెంటి విషయమై చర్చిస్తుంది. (ముసాయిదా ఒడంబడిక 5 వ పేరా)

ఖైదీల సమస్య

పైన వివరించినట్లు, కొరియా శాంతి సంభాషణలలో, యుద్ధ ఖైదీల సమస్య ఒక్కటే యుద్ధ విరమణ ఒడంబడికకు ఆటంకంగా మిగిలిపోయింది. చివరకు ఈ ఖైదీల సమస్యపైనకూడా, మార్పిడి సమస్యపైన తప్ప మిగతా అన్ని సమస్యలపైనా అంగీకారం కుదిరింది.

గత 5 నెలలుగా కొరియా శాంతి సంభాషణలకువిఘ్నంకలిగిఅవిరామయినవి పడ్డవి. ఈ విఘ్నం కలిగిఉండకపోతే ఈ పాటికి ఖైదీల మార్పిడి సమస్య కూడా పరిష్కారం అయిఉండేది.

ఒక్కటి మాత్రమే గాక మరొక విషయంకూడా అంగీకరించటం జరిగింది. యుద్ధవిరమణ జరిగిన తరువాత మూడు నెలలకు ఉభయవర్గాల ప్రతినిధులతో, ఉన్నతస్థాయికి చెందిన ఒక రాజకీయసభ జరుపాలి. ఈ సమావేశము, కొరియాలోని విదేశీసేనల నిర్గమన, కొరియా సమస్య శాంతియుత పరిష్కారము - ఈ రెంటి విషయమై చర్చిస్తుంది. (ముసాయిదా ఒడంబడిక 5 వ పేరా)

ఖైదీల సమస్య

పైన వివరించినట్లు, కొరియా శాంతి సంభాషణలలో, యుద్ధ ఖైదీల సమస్య ఒక్కటే యుద్ధ విరమణ ఒడంబడికకు ఆటంకంగా మిగిలిపోయింది. చివరకు ఈ ఖైదీల సమస్యపైనకూడా, మార్పిడి సమస్యపైన తప్ప మిగతా అన్ని సమస్యలపైనా అంగీకారం కుదిరింది.

గత 5 నెలలుగా కొరియా శాంతి సంభాషణలకువిఘ్నంకలిగిఅవిరామయినవి పడ్డవి. ఈ విఘ్నం కలిగిఉండకపోతే ఈ పాటికి ఖైదీల మార్పిడి సమస్య కూడా పరిష్కారం అయిఉండేది.

ఒకపైపున పోరాటం జరుగుతున్నప్పటికీ గాయపడిన, జబ్బుపడిన ఖైదీలను జెనీవా ప్రణాళిక 109 వ క్లాజు ననుసరించి పరిష్కారం చేసుకోవటానికి ఐ. రా. స. సేనాని ఈనాడు తన సంసిద్ధతను తెలియజేశాడు. గనుక గాయపడిన, జబ్బుపడిన ఖైదీల సమస్య సహేతుకంగా పరిష్కారమైనట్లయితే మొత్తం ఖైదీల మార్పిడి సమస్య యావత్తూ పరిష్కారం కానటం సులభసాధ్యమౌతుంది. ఇది చాలా సహజంగానూ, సామరస్యంగానూ జరిగిపోదగిన విషయం.

పరస్పరం సర్దుబాటు చేసుకునే ధోరణి ఉభయ పక్షాలలోను సత్వర యుద్ధ విరమణ జరగవలెనని హృదయపూర్వక వాంఛ. ఈ రెండు ఉంటే చాలు; ఈ సమస్య తప్పక పరిష్కారమౌతోంది.

యుద్ధ విరమణ జరిగిన వెంటనే, ఖైదీల నందరినీ జనీవా ప్రణాళిక 118వ క్లాజు ననుసరించి, మార్పిడి చేసుకోవలెనని చైనా, కొరియా ప్రభుత్వాలు మొట్టమొదట నుంచీ నాడిస్తూ వచ్చినవి. (యుద్ధవిరమణ జరిగిన వెంటనే ఖైదీల నందరినీ వారివారి స్వదేశాలకు పంపివేయాలి అని 118 వ క్లాజు నిర్దేశించుతుంది. —సం) ఇప్పటికీ, మా ఉభయ ప్రభుత్వాలు అదే అభిప్రాయాన్ని కలిగి ఉన్నవి.

రాజీ ప్రతిపాదన

ఇదివరకే, కొరియా యుద్ధ [illegible] కుదుపుచేసిన సంఘటనలు జరిగినట్లయితే వాటిని సర్దుబాటు చేసే బాధ్యత ఉభయపక్షాల్లో నియమించిన 10 మంది ఉన్నత సైనికోద్యోగుల ఉపసంఘానికి వప్పజెప్పవలెనని కూడా అంగీకరించటం జరిగింది. ఖైదీలమార్పిడికై ఏర్పడే కమిటీపైనకూడా ఈఉపసంఘానికే అధికారం ఉంటుంది.

(19, 20, 24, 25, 26 పేరాలు)

ఇంకా అనేక విషయాలపై అంగీకారం యిదివరకే కుదిరింది. ఒక తటస్థ దేశాల కమిషన్ ఏర్పాటు చేయబడాలి. చైనా-కొరియా ప్రభుత్వాలు సూచించిన పోలెండు, జెకోస్లేవేకియా ప్రభుత్వాలు నియమించే యిద్దరు ఉన్నతోద్యోగులు, ఐక్యరాజ్యసమితి సేనాని సూచించిన స్వీడెన్, స్విట్జర్లాండ్ ప్రభుత్వాల ప్రతినిధులు ఇద్దరు, మొత్తం నలుగురు ఈ తటస్థ కమిషన్‌లో సభ్యులుగా ఉంటారు. ఈ కమిషన్ ఆధ్వర్యాన, తటస్థ పర్యవేక్షక దళాలు కొన్ని ఏర్పాటు చేయబడతాయి. ఈ పర్యవేక్షక దళాలు ఉత్తరకొరియాలోని సినిజా, ఛాంగ్‌జన్, హంగ్‌నాం, మనాన్సా, సినాంజు, రేవుపట్టణాలలోను దక్షిణకొరియాలోని ఇంఛాన్, తేగూ, పూసాన్, కాంగ్‌నుంగ్, కున్సాన్ రేవుపట్టణాలలోను కచ్చీ ఇస్తుంటాయి. ఈ రేవుపట్టణాల గ్యుడా, సైనికులు, సైనికసామగ్రి దిగుమతి కాకుండా ఈ దళాలు జాగ్రత్త వహిస్తాయి.

ఈ దళాలు, నిష్పక్షపాతరహిత ప్రాంతంలోనేగాక విరమణ ఒడంబడికకు ఉల్లంఘన జరిగినట్లు తెలిస్తే ఇతర ప్రాంతాలలోకూడా ప్రత్యేక పరిశీలన జరుపవచ్చు. (36, 37, 40, 41, 42, 43 పేరాలు)

ఈ పై విషయాలు మాత్రమే గాక మరొక విషయంకూడా అంగీకరించటం జరిగింది. యుద్ధవిరమణ జరిగిన తరువాత మూడు నెలలకు ఉభయవర్గాల ప్రతినిధులతో, ఉన్నతస్థాయికి చెందిన ఒక రాజకీయసభ జరుపాలి. ఈ సమావేశము, కొరియాలోని విదేశీసేనల నిర్గమన, కొరియా సమస్య శాంతియుత పరిష్కారము - ఈ రెంటి విషయమై చర్చిస్తుంది. (ముసాయిదా ఒడంబడిక 5 వ పేరా)

ఖైదీల సమస్య

పైన వివరించినట్లు, కొరియా శాంతి సంభాషణలలో, యుద్ధ ఖైదీల సమస్య ఒక్కటే యుద్ధ విరమణ ఒడంబడికకు ఆటంకంగా మిగిలిపోయింది. చివరకు ఈ ఖైదీల సమస్యపైనకూడా, మార్పిడి సమస్యపైన తప్ప మిగతా అన్ని సమస్యలపైనా అంగీకారం కుదిరింది.

గత 5 నెలలుగా కొరియా శాంతి సంభాషణలకువిఘ్నంకలిగిఅవిరామయినవి పడ్డవి. ఈ విఘ్నం కలిగిఉండకపోతే ఈ పాటికి ఖైదీల మార్పిడి సమస్య కూడా పరిష్కారం అయిఉండే

ఆంధ్ర ప్రజల మహత్తర విజయం

స్వరాష్ట్రాభిలాషులగు ప్రజలందరికీ ఆంధ్రుల ఆదర్శం

అక్టోబరు 1 వ తేదీ నాటికి నూతన ఆంధ్రరాష్ట్రి మేల్పడుతుందని వెలువడిన అధికార ప్రకటన ఆంధ్ర ప్రజల కొక మహత్తర విజయమనీ, కొత్తరాష్ట్రం సర్వాంగ సుందరంగా విలసిల్లేటట్లు చేయడానికి ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ తయారు చేసిన కార్యక్రమం ప్రజామోదకరంగా ఉందనీ 'క్రాస్ రోడ్స్' పత్రిక తన సంపాదకీయంలో వివరించింది. దాని పూర్తిపాఠం ఈ దిగున యిస్తున్నాం

అక్టోబరు మొదటి తేదీన, నూతన ఆంధ్ర రాష్ట్రి మవతరించబోతున్నదని వెలువడిన అధికార ప్రకటన, ఆంధ్రప్రజలు జాతీయ హక్కులకోసం సాగించే ఉద్యమంలో ఒక ప్రధాన ఘట్టం; తాము చిరకాలంనుంచీ కోరుకుంటున్న స్వరాష్ట్రం నిర్మించబడడంతో, ఇదివరకు ఆంధ్రరాష్ట్రి సాధనకోసమై మహోద్యమంలో పాల్గొన్న, పోరాటాలలో త్యాగాలను చేసిన, అసువు లర్పించిన లక్షలాది ప్రజల, త్యాగులఆశయాలు ఫలోన్ముఖానికి రాగలవు. ఈ విజయం ఆంధ్రుల సమైక్య సాధనా ఫలితం; అనేక కోట్ల పురుషులు, మహిళల జీవితంలో వివిధ వృత్తులవారు, తమ హక్కులను సాధించుకుందుకు, భుజంభుజం కలిపి, ఒకే గొంతుకతో నిలిచి, పోరాడారు. ప్రజలందరి సమైక్యకృషి, ఒకే గొంతు. వీటిని కాదనడానికి ఏ ప్రభుత్వానికీ సాహసం లేకపోయింది. స్వతంత్ర భారతదేశంలో మన ప్రజలు ప్రజాస్వామికంకోసం చేసే పోరాటాలలో ఇదిఒక విజయం. నూతన ఆంధ్రరాష్ట్రి అవతరణ, మన భారతదేశ ప్రజల ప్రజాస్వామిక పోరాటాలలో ఒక ప్రధాన విజయం.

ఆంధ్రులు తమ చిరకాల వాంఛితమైన ఆంధ్రరాష్ట్రాన్ని సాధించగల్గడమెంతో ముదావహం. రాష్ట్రనిర్మాణం జరిగినపుడు అని తెలుగు ప్రజలు సంతృప్తిపడి ఊరుకోరాదు; నిర్మింపబడిన ఆంధ్ర రాష్ట్రం, ప్రజాభ్యుదయానికీ, భద్రతకూ, జీవితానందానికీ, ఉపయుక్త మయ్యేతీరు పటిష్టం చేసుకోవలసియుంది. ఆంధ్ర ప్రజల ఉజ్వల భవిష్యత్తుకోసం, జీవిత సౌభాగ్యంకోసం, తమ ప్రత్యేక రాష్ట్రం యేర్పడవలెనని చిరకాలంనుంచీ వాంఛిస్తున్నారు. ఇంతవరకు కొనసాగింపబడిన యీ పోరాటం మున్ముందు తమ భవిష్యత్తు చక్కబడేవరకూ తెలుగు ప్రజలు కొనసాగించాలి. నూత్నఆంధ్రరాష్ట్రం అవతరించి తమకందరికీ పరిపూర్ణ జీవితాన్ని ప్రసాదించగలదని ప్రజలు విశ్వసిస్తున్నారో, ఆ ప్రజలు తమ ఆశయాలు, నెరవేరేవరకు జీవితాభ్యుదయం సమకూరేవరకూ పోరాటం నుండి విరమింపరాదు.

సమైక్యతతో ఆంధ్రులు తమరాష్ట్రం కోసంపోరాడారు; తమరాష్ట్రంసంపూర్ణంగా నిర్మింపబడేందుకై తెలుగుప్రజలంతా సమైక్య విధానాన్ని ఆచరించవలసివుంటుంది. ఆంధ్రప్రజల బహుముఖాల అభ్యుదయం సాధింపబడాలి. వారి జీవితస్థాయి అభివృద్ధికాబడాలి, కడుపునిండా తినడానికి తిండీ, కట్టేందుకు బట్ట, నివసించేందుకు ఇల్లూ వాకిలీ ఒసంగబడాలి. తెలుగుభాషులు అధికపంటలు పండాలి. నూతన పరిశ్రమలతో ఆంధ్ర నగరాలు కళకళలాడాలి. ఆంధ్ర రైతులు తమ కోడుకులను, 'కూతుళ్ళను పాఠశాలలకు పంపి చదివించుకునేటందుకై వారి జీవితస్థాయి అభివృద్ధి కావాలి. ఆంధ్ర మేధావులు తమ సంస్కృతిని సంపన్నవంతం కావించుకునేటందుకై అన్ని సౌకర్యాలు ఒసంగబడాలి!

ప్రజల జీవితాన్ని అనేకవిధాల పరిపూర్ణవంతం చేయునిమిత్తం ప్రజోపయోగకర, అభివృద్ధికర కార్యక్రమాలను నిర్వర్తించనినాడు, ఆంధ్రరాష్ట్రం బలహీనమవుతుంది; నూతనంగా ఏర్పడిన తమ రాష్ట్రాన్ని ఆంధ్రా ప్రజలు హృదయపూర్వకంగా బలపర్చవలెనంటే, ఆంధ్ర ప్రజలు ఏకోన్ముఖులై తమ రాష్ట్రాన్ని పటిష్టం చేయవలెనంటే, ప్రజల హక్కులు, కోరికలు, ఆశయాలు ఆచరణలో పెట్టబడాలి ప్రజల అండయే ప్రభుత్వ బలం.

నూతన ఆంధ్రరాష్ట్రసిద్ధికై జరిగిన పోరాటంలో, కమ్యూనిస్టుపార్టీ సక్రమ పంథాను అనుసరించింది; గుర్తు తర బాధ్యతను వహించింది, ఆంధ్ర ప్రజలకు స్వేచ్ఛ కావలెనని, గతంలో కమ్యూనిస్టుపార్టీ నిర్వహించిన పోరాటాలు, తమ పత్రికలపై లిఖింపబడతాయి. ప్రస్తుతం వున్న పరిస్థితులలో, కొన్ని అవధులతో నిర్మింపబడనున్న ఆంధ్రరాష్ట్రి నిర్మాణపురోభివృద్ధులకై ఆవున్న అవధులలోనే ఎంత హెచ్చు శ్రేయస్సును అభ్యుదయాన్ని సాధించవచ్చునో, అంతటి పురోభివృద్ధిని కాంక్షిస్తూ, దాని ఆచరణకై, కమ్యూనిస్టుపార్టీ నేడునిర్మాణాత్మకమైన, స్పష్టమైన ఒక కార్యక్రమాన్ని రూపొందించి ప్రజలముందు వుంచింది. సత్వరమే, ఏమాత్రం కాలహరణం లేకుండా, ఈ కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టవలసినదిగాఅన్నిరాజకీయపార్టీలను సంస్థలను వ్యక్తులను అభ్యర్థిస్తున్నది. ఆంధ్రరాష్ట్రం భావిలో బహుముఖాలుగా పురోగమించవలసివుంటుందికనక తాను సూచించిన కార్యక్రమాన్ని అమలు పెట్టేందుకై, హృదయపూర్వకంగా సహకరించగలదని కమ్యూనిస్టుపార్టీ స్పష్టంగా ప్రకటించింది.

ఆంధ్రులొక ఉదాహరణ

ఆంధ్ర ప్రజలపైనను, నాయకులపైనను నేడొక మహత్తర బాధ్యతున్నది. నూతన భారతదేశంలో తమ రాష్ట్రానికై పోరాడి, సాధించిన గౌరవం కీర్తి, ప్రతిష్టలు ఆంధ్రులకు దక్కింది. తమతమ రాష్ట్రాలను సాధించుకునే టందుకై, ప్రయత్నాలుచేసే భారతదేశంలోని తదితర జాతీయ ప్రజలకు ఆంధ్రులు తమ స్వరాష్ట్రాన్ని సాధించడంద్వారా, ఒక మార్గాన్ని చూపించారు. నూతన ఆంధ్ర రాష్ట్రమును ఒక బలమైనదిగా చేసుకోవడంలోనూ, తమ ప్రజలకు సకల విధాలా అభ్యుదయాన్ని కాంక్షించే విధానాలను అనుసరించడంలోనూ, ఆంధ్రులు, భారతదేశంలోని మిగిలిన వివిధ జాతీయ ప్రజలకు ఆదర్శవంతులై మెలగాలి. మనదేశంలో తమ తమ స్వరాష్ట్రాలకోసం, ప్రజా స్వామిక పోరాటాలను కావించే వివిధప్రాంతాల ప్రజలకు, ఆంధ్రులు సంపన్న సమర్థనీయ రాష్ట్ర నిర్మాణంద్వారా, అమిత విశ్వాసాన్నీ ఉత్సాహాన్నీ కలిగించాలి; భారత దేశందలి ప్రజలకందరికీ, సంపూర్ణ విశ్వాసాన్ని బలాన్నీ తమ నిర్మాణాత్మక కృషిద్వారా ఒసంగాలి. ఈ విశ్వాసం ఒక్క ఆంధ్రప్రజలకే కాక, మొత్తం భారతదేశ ప్రజలకుకలిగి వారందరికీ ఉత్సాహోద్రేకాలను, కలిగించి, ఆదర్శవంతమై మెలగాలి.

ఎగరేద్దాం

(3 వ పేజీ తరువాయి)

"ఎందుకమ్మా ?" అడిగాను.

"నిన్న చెప్పితినిగా శాంతి కపోతం ఎగిరివెళ్ళి మన నాన్నని తీసుకువస్తుందని" అని అంది.

నిర్మలను మనం ఏ విషయంలోనూ మరిపించలేము. కమలమ్మ తన వైధవ్య స్థితికి అసహాయతకు భయపడి నిర్మలను అక్కడ నివసించే ఇతర పిల్లలతో సంబంధం లేకుండా చేసింది. బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా పెరిగిన నిర్మల మనస్థత్వం కడు విచిత్రమయింది. మనం ఆ అమ్మాయిని మాటలతో మభ్యపరచలేము.

దాని తర్వాత కొద్ది మాసాలవరకూ అప్పుడప్పుడు నన్ను అడుగుతూనే ఉంటుంది శాంతి కపోతం ఎప్పుడు ఎగురుతుందని. వేసవికాలం గడిచిపోయింది. నాకు స్కూలు మళ్ళా తెరిచారు. మాన్‌సూను వర్షాలు ఆలస్యంగా ప్రారంభమయినయి. నిర్మలకు జ్వరం వచ్చింది. వర్షాకాలం నెమ్మదిగా ఉండటంవల్ల వచ్చిన జ్వరం అని ఉపేక్షించాము పది నాలయినా ఏవిధమయిన తగ్గుదలా లేదు. చివరకు విషజ్వరంలోనికి దింపింది. స్కూలుకి సెలవు పెట్టాను. "దాన్ని ఒకదాన్ని బ్రతికించు నాయనా ఇంతకాలం నుండి నానికొరకే బ్రతుకు తున్నాను." అని నిర్మల తల్లి భోరున ఏడ్చింది. మళ్ళా నాకు ప్రాణం నిలువలేదు. నిర్మల జబ్బే మాత్రం తగ్గే సూచనలు కన్పించలేదు. నేను మాన్నేహితుడు ఇద్దరం మంచం మీద కూర్చుని నిర్మలవంక చూస్తున్నాము. అంతజబ్బులో కూడా నిర్మల కళ్ళు నిర్మలంగా మెరుస్తున్నవి. నిర్మల ఒక్కసారిగా లేవబోతూ అన్నది. "అన్నాయ! శాంతకపోతం ఎప్పుడు ఎగురుతుంది?" అన్నది.

"దేశాలలో యుద్ధాలు ఆగిపోయింతర్వాత!"

"యుద్ధాలు ఎందుకాగవ్ ?"

"ఆగిపోతాయ! ఆగిపోయేందుకే

మరి శాంతికపోతం ఎగురుతోంది!"

"శాంతి కపోతం నువ్వూఎగరేయ;

మరి నాన్న తిరిగి రావద్దూ ?"

"నువ్వూ నేనూ ఎగరేద్దాం!"

"ఇంకెప్పుడన్నాయ ?"

"నీకు కాస్త నిమ్మళించాక!

స్వీకారం

పంచవర్ష ప్రణాళిక

పుచ్చలపల్లి సుందరయ్య

వెల : 6 అణాలు

ప్రతిఫలం

(నాటికలు)

సుంకర సత్యనారాయణ

వెల : రూపాయి

స్టాలిన్ గీతాలు

వెల : పావలా

ప్రతులకు :

విశాలాంధ్ర ప్రచురణాలయం,

విజయవాడ

'సచిత్ర ఆయుర్వేద'

(హిందీ)

(ఏప్రిల్ సంచిక)

శ్రీ వైద్యనాథ ఆయుర్వేదభవన్ లిమిటెడ్

నం. 1. గుస్తాదేవ్ (శోడాసాంకూ)

పో. బా. 6885, కలకత్తా

సంవత్సర చందా : రు 4—0—0

మన పై పెరహస్యాలు

(4 వ పేజీ తరువాయి)

లంకాస్టర్‌నుండి విమానాలు పోయి బాంబులు వర్షం కురిపించాయి! కెన్యాలో వందలాది, వేలాది అమాయకులు చిత్రవధ చేయబడుతున్నారు. మలయాలో ఇక బ్రిటిష్‌వారి ఆధిపత్యం ఉండరాదని ఆ ప్రజలు అంటున్నందుకుగాను ఎన్నో చిత్రవధలు కొనసాగిపోతున్నవే! అట్లాంటప్పుడు బ్రిటిష్‌వారిని మన కోకమిషనర్ తీరుబడిగా కీర్తిస్తున్నాడు! దక్షిణ ఆఫ్రికాలో కొంతమంది ఆఫ్రికన్‌లకు భారతీయులకు సాధారణ పౌరసత్వాలు కూడా ఔచిత్యమయి పోతున్నవి.

పరువు ప్రతిష్టలు కాపాడుకోవాలి !

భారతీయులు ఎక్కడవున్నా వారి విషయమై వారి గౌరవాన్ని కాపాడేటందుకు మన జాతీయ గౌరవాన్ని పరువు ప్రతిష్టలను నిలుపుకోనేటందుకు మన ప్రభుత్వం వెంటనే ఈఅన్యాయాలకు అసమ్మతి తెలిపాలి. తగు చర్యలను తీసుకొని మన జాతీయతను కాపాడుకోవాలి.

కామన్వెల్తులో వున్న రాజ్యాల ప్రజలందరు ఇదేవిధంగా కోరుతున్నారు. పండిట్ నెహ్రూ మన దేశం కామన్వెల్తులో వుండడం మనుషుల దేశస్వాతంత్ర్యానికే మాత్రం శ్రేయస్సుకాదనీ, పైగా నిరోధకరమనీ అంగీకరించడానికి జంకుతున్నాడు కాని మన ప్రజలకు తెలుసును; కామన్వెల్తు సభ్యత్వం మనముప్పుకేనని!

షాహుకారువృష్టి ప్రభుత్వం !

సెంట్రల్ బ్యాంకాఫ్ ఇండియా అధ్యక్షుడు సర్ హరీ మోహన్ మాలిక్ బ్యాంకు జనరల్ మీటింగులో మాట్లాడుతూ, గతసంవత్సరం మన బ్యాంకు ఒక కోటిరూపాయలకు పైగా లాభం గడించిందని పేర్కొన్నాడు. దేశంఅభివృద్ధి ప్రణాళికలకు మన ప్రభుత్వం వెచ్చించడానికి డబ్బు లేదంటున్నది! తిండిలేక నూడిపోతున్న జనం పైగా ప్రభుత్వాలు కొత్త పన్నులను వేస్తున్నాయి. మన దేశంలోవున్న మనుష్యుల శక్తినీ, ప్రకృతిసంపదలను తగువిధంగా ఉపయోగించుకుందుకు ప్రభుత్వం ముందుకు రావడంలేదు. ఖజానాలో వున్న ధనాన్ని ప్రజాక్షేమానికి ఉపయోగించడానికిబదులు, ప్రజాప్రభుత్వం షాహుకారులాగ లాభాలను గురించి చూస్తూన్నారు. ఫైనాన్స్ మంత్రి, ఆర్థికవేత్తలు, సోషలిస్టు నాయకులు కాపిటల్ ఫౌండేషన్ ఎంతో అవసరమని చెబుతున్నారు. కాని ఇప్పుడు ప్రత్యక్షంగా కనిపిస్తున్న ధనాన్ని ప్రజాక్షేమంకోసం, దేశ సౌభాగ్యంకోసం ఎలా వినియోగించవలెనో మాత్రం వారు ఆలోచించరు!

చదవండి

సోషలిస్టు సిద్ధాంతాలు – ఆచరణ

వెల : 0–10–0.

అజంతావారి "వయారిభామ" లో అభినేత్రి సులోచన

'హంగారిభామ'గా సినిమాయవనికపై తెరపై పరిచయం చేయబడుతోంది.

కృష్ణాలోయప్రాజెక్టుస్కీములో గండికోటకుసముచితస్థానం

ప్లానింగ్ కమీషన్ ఉపాధ్యక్షునికి ఆంధ్ర పార్లమెంటు సభ్యులు సమర్పించిన నివేదిక

గండికోట ప్రాజెక్టును పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసిందిగా కోరుతూ ఈ నెల మొదటి వారంలో పార్లమెంటు సభ్యులు శ్రీ కడియాల గోపాలరావు, శ్రీ. ఈశ్వర రెడ్డి, సి. ఆర్. చౌదరిగార్లు ప్లానింగ్ కమీషన్ ఉపాధ్యక్షులు శ్రీ టి. టి. కృష్ణమాచారికి ఒక నివేదిక సమర్పించారు. నివేదిక యీదిగువ యిస్తున్నాం.

కడపజిల్లా రైతాంగం ఏనాటినుండో గండికోట ప్రాజెక్టుకోసం ఆందోళన జరుపుతున్నారు. దీనివలన జమ్మలమడుగు, పొద్దుటూరు, కమలాపురం కడపతాలూకాలోని $1\frac{1}{2}$ లక్షలఎకరాల భూమి సాగవుతుంది. అందుకు ఎస్టిమేట్లు కూడా ఏనాడో పూర్తి అయివున్నాయి.

కాని ఆతర్వాత పరిశీలనలో గండికోట ప్రాజెక్టు వలన 50 వేల ఎకరాల భూమి మాత్రమే సాగు అవుతుందని, అందుచేత కృష్ణా నీటిని గూడా గండికోటకు అందజేయాలని అప్పుడే గండికోట ప్రయోజకారిగ ఉంటుందని తేలింది.

కృష్ణా - పెన్నార్ రభస

ఇంతలో మద్రాసుప్రభుత్వం కృష్ణా-పెన్నారు ప్రాజెక్టును లేవనెత్తి గండికోటకు సరిపడా 1800 క్యూసెక్కుల నీటిని సప్లయి చేస్తామని అన్నారు. కాని తమ ప్రయోజనాలకు భంగకరమవటంచే ఆంధ్ర ప్రజానీకం కృష్ణా - పెన్నారును తిరస్కరించారు.

భోస్లా కమిటీ నివేదికలో ఆంధ్ర ప్రజల కోర్కెల కనుగుణ్యంగానే సూచనలు జరిగినవి. కాని గండికోటకు నీరు సప్లయి విషయం మాత్రం ఉదహరించ బడలేదు. కృష్ణాలోయ ప్రాజెక్టు స్కీములలో ఈ కమిటీవారు గండికోటనుఅసలుజేర్చలేదు. సరికదా గండికోటకు సప్లయి చేయడానికి తగినంత నీరు కృష్ణలోలేదని నిశ్చితంగాచెప్పారు.

దక్షిణాదికైలే నీరుందిగాని గండికోటకు లేదా ?

ప్రస్తుతం చెంగల్పట్టు జిల్లాలోని $2\frac{1}{2}$ లక్షల ఎకరాలకు నీరు సప్లయిచేయడానికి వీలున్నదని, ముందుముందు గోదావరినీరు కృష్ణకు మళ్లించటం ద్వారా చెంగల్పట్టు,ఉత్తర ఆర్కాట్ జిల్లాలో 7-1/2 లక్షల ఎకరాకు నీరుసప్లయికి వీలున్నదని కృష్ణా - పెన్నారు స్కీము ప్రయోజనాలగురించి చెప్పగల్గిన భోస్లా కమిటీవారు - గండికోట ప్రాజెక్టుకు నీరు లేదనటం చాలా విడ్డూరంగాను, వింతగాను ఉంది. భోస్లా కమిటీ నివేదికలో గండికోటప్రాజెక్టు మినహాయించడం కడపజిల్లా వాసులకు పిడుగుపడినట్లుగానే భావించారు.

గండికోటకు సప్లయి చేయడానికి కృష్ణలో నీరు లేదని భోస్లా కమిటీవారు చేస్తున్న వాదన హేతుబద్ధంగా ఎవరికీ కన్పించటంలేదు. నందికొండ ప్రాజెక్టు కుడి కాలవ ద్వారా మొదట దశలోనే చెంగల్పట్టుజిల్లాలో $1\frac{1}{2}$ లక్షల ఎకరాల సాగుబడికి అతరువాత 7 1/2 లక్షల ఎకరాలు సాగుబడికి కూడా మూడు ప్రత్యామ్నాయాలను సూచించింది.

సిద్ధేశ్వరం నుండి దక్షిణాదికి తరలించుటకు 30 యూనిట్లు నీరు లభ్యం అవుతుందని, ఆదిలోనే మద్రాసు కాల్వ తవ్వితే 6000 క్యూసెక్కుల నీరు తరలించవచ్చునని చాలాస్పష్టంగా తెలిపారు.

సుంకేశుల ఆనకట్ట, కె. సి. కెనాల్ పునర్నిర్మించి కావలి, కన్నూరు కాలవల ద్వారా నెల్లూరు జిల్లాకు 2600 క్యూసెక్కుల నీరు సరఫరా చేయవచ్చునని కూడా భోస్లా కమిటీ అంగీకరించుతోంది. కాని గండికోటకు మాత్రం

(మిగతా 7 వ పేజీలో)

సంపూర్ణ మతస్వాతంత్ర్య మనుభవిస్తున్న సోవియట్ రష్యా ప్రజానీకం

సోవియట్ రష్యాలో ప్రజలకు ప్రార్థనాది మత స్వాతంత్ర్యంలేదనీ ఇచ్చాను పూర్వక మతమును వారనుసరింప నిరోధింపబడుతున్నారనీ, కాకమ్మ, కట్టుకథలను అల్లి అదేపనిగ, విదేశాలలో కొందరు దుర్మార్గఉద్దేశ్యంతో ప్రచారం చేస్తున్నారు. కాని సోవియట్‌రష్యాను పర్యటించిన బ్రిటన్ కెనడియన్ తదితర దేశస్థులు, మేధావులు తాము సోవియట్ రష్యాలో చూచినది, యిందుకు విరుద్ధమని అక్కడి ప్రజలకు సంపూర్ణ మతస్వాతంత్ర్యముకలదని, అనేకసార్లు ప్రకటిస్తూనే వున్నారు. వాటి నన్నిటినీ పరామర్శిస్తూ ప్రస్తుతం రష్యాలో వున్న శ్రీ ఎ. కె. గోపాలన్ ఈ వ్యాసంలో తన అనుభవాలన్నీ వివరిస్తున్నారు.

మన భారతదేశంలో గత సాధారణ ఎన్నికలు జరుగుతున్నపుడు, తమ ప్రయోజనార్థమై ముస్లింలీగ్, కాంగ్రెసులు, కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా ఒక నినాదాన్ని లేవదీశాయి: "కమ్యూనిస్టులకు ఓట్లు వేశారంటే, వారు పదవులలోనికి వస్తే, దేశంలో గుళ్ళూ గోపురాలు, మసీదులు, చర్చిలు విధ్వంసము చేస్తారు. రష్యాలో విప్లవానంతరం దేవాలయాలన్నీ మంటగలిశాయి. ఇపుడు రష్యాలో మత స్వాతంత్ర్యమన్నది లేదు!" ఈ అబద్ధాల ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయిన విష ప్రచారాన్ని అమాయకులైన ప్రజలు కొందరు నమ్మక తప్పలేదు. పలుచోట్ల రష్యాదేశంలో మత స్వాతంత్ర్యం వున్నదా లేదా అని నన్ను మనదేశంలో ప్రశ్నించారు. ముస్లిం జనసామాన్యాన్ని అజ్ఞానాంధకారములో వుంచేందుకై ముస్లింలీగ్, భారతీయులను మోసగించి ఎన్నికలలో గెలిచేందుకై కాంగ్రెసు ఇట్లాంటి అబద్ధపు ప్రచారాల చాటున ఇంద్రజిత్తు ఎత్తుగడలను పన్నారు. ఇది సహజమేమరి! భూస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థల పరిరక్షణకు కంకణం కట్టుకున్న పార్టీలు యింతకంటే వేరొక విధంగా ఎట్లా ప్రవర్తిస్తాయి ?

హస్తిమశకాంతరభేదం

రష్యాలో ముస్లింల నేటి పరిస్థితి నొకసారి తిలకించండి. విద్యావంతులైన ఉపాధ్యాయులు, నర్సులు, డాక్టర్లు, ప్రొఫెసర్లు – నటులు – రచయితలు – సమిష్టి వ్యవసాయ క్షేత్రజులు, ముస్లిములలో అనేకులు కలరు. వీరి జీవితపరిస్థితినీ, భారత దేశంలోని ముస్లింల జీవనస్థాయినీ తారతమ్య దృష్టితో పరిశీలిస్తే, ఈ రెండు దేశాల ఆర్థిక సాంఘిక సాంస్కృతిక రాజకీయ స్థితిగతుల వ్యత్యాసమవగతం కాగలదు. మలబారులో అత్యధిక సంఖ్యాక బీద ముస్లిం జనసామాన్యం ఆకలితో అలమటించి పోతున్నారు. చదువుసంధ్యాలేక నిరక్షరాస్యతతో క్రుంగిపోతున్నారు. ఐజరు బైజాన్, టర్కిమన్‌స్తాన్, యుజ్‌బెక్ మొదలైన రిపబ్లిక్‌లలోగల ముస్లిములలో విద్యాబోధన విరివిగా సాగుతున్నది. వారిలో ఎవరూ నిరక్షరాస్యులు లేరు. విద్యావంతులనేకులు జీవితరంగంలో ప్రాముఖ్యతను వహించారు. భారతదేశంలో 10 వేల మందికి ఉన్నతవిద్య నభ్యసించేవారిసంఖ్య 9; స్వీడన్‌లో 21; ఇటలీలో 32; డెన్మార్కులో 54; ఫ్రాన్స్‌లో 36; రష్యాలోని తుర్కిమన్‌లో 60; ఉజ్‌బెక్‌లో 93; ఖిర్గిజ్‌లో 64. అసలు సత్యమిలా వుండగా, మన భారతదేశంలో వ్యతిరేక ప్రచారం జరిగిపోతూవున్నది.

సంపూర్ణ మతస్వాతంత్ర్యం

సోవియట్ యూనియన్‌లో మత స్వాతంత్ర్యం లేనేలేదని భారతదేశంలో సాగే ప్రచారం ఎంతో కాలం ప్రజలను మోసగించలేదు. విదేశాలనుంచి వచ్చిన అనేక ప్రముఖులు సోవియట్ రష్యాను ఆ దేశ పరిస్థితులను స్వయంగా దర్శించి వారి అభిప్రాయాలను స్పష్టంగా ప్రకటిస్తూనే వున్నారు. భారతదేశంనుంచి వచ్చిన శాంతి మహాసభ ప్రతినిధివర్గం రష్యాలో గత మాసమే పర్యటించింది. ఆదివారం వాళ్ళు చర్చికి వెళ్ళి అక్కడ జరుగుతున్నదంతా తాము కళ్ళారా చూశారు. కనడా ప్రతినిధివర్గ సభ్యుడు డైసోన్ కార్ట్రైస్ అనే ఆయన సామ్యవాద వీక్షణ అనే తన గ్రంథంలో యిలా వ్రాశాడు : "'దేవుడూ దెయ్యమూలేదని' ప్రచారం చేయబడుతున్న రష్యా దేశంలో మేము కొన్ని చోట్ల మైళ్ళు పర్యటించి చూచాము. రైలుమీద మేం ప్రయాణము చేస్తూవుంటే మాకు ఎదురైన ప్రతీనగరంలోను, పల్లెలోను అనేక చర్చిలు కనిపించాయి. ఎన్ని దేవాలయాలు, కలవో లెక్కిద్దామని ప్రయత్నించి చూచాముగాని, మా మట్టుకు మాకే విసుగు పుట్టింది. గ్రామాలలో మోటార్ల మీద తిరుగుతున్నపుడు మాకు దేవాలయాలు లేకుండా కనిపించిన గ్రామాలు గుండేరాలు! ఏ గ్రామములో చూసినా నూట్లెంగా కట్టబడిన అందమైన, చర్చి శిఖరాలు కనులలో మెరుస్తూ కనిపించసాగాయి. యిదంతా మత వ్యాప్తిగ్రంథం లేదని మన కెనడా దేశంలో ప్రచారం చేయబడుతున్న రష్యాలోనిపంక్తి. పాఠశాలలోమత విరుద్ధబోధన చేయబడుతున్నదని, స్కూళ్ళలో పోస్టర్లదగ్గర గుంపు పుస్తకాలవరకుఖ వేసిన కెనడాలో ప్రచారం చేయబడింది. కాని ఇదంతా పట్టి అభూతకల్పనలని మాకు అనుభవంమీద తెలిసివచ్చింది. ఏ ఒక్క స్కూలులోను మతవిరుద్ధమైన పోస్టరు నేది మాకు కనిపించనేలేదు! ఏ ఒక్క నినాదమూ వ్రాయబడివుండలేదు. రెడ్ స్క్వేర్ దగ్గర అతిప్రాచీనమైన కెథడ్రిల్ శిథిలావస్థలోవుండగా దీనినతిసుందరవంతంగా పునర్నిర్మించి గొప్ప శిల్ప ఖండంగా తయారుచేశారు. ఇప్పటికీ దాని పునర్నిర్మాణం సాగుతూనే వుంది. దేశంలో ప్రఖ్యాత శిల్పులు ఈ కెథడ్రిల్‌ను నిర్మిస్తున్నారు.

ప్రపంచంలో సాటిలేని దేవాలయం

క్రెమ్లిన్ అంతర్భాగంలో అనేక ప్రత్యేక చర్చిలు, మసీదులు, గోపురాలు మనకు కనిపిస్తాయి. ఇవి విప్లవవానికి పూర్వం జారుచక్రవర్తులు, చక్రవర్తినులు ప్రత్యేకం తమ కొరకై నిర్మించుకున్న దేవాలయాలు; ఆనాడు వీటి సందర్శనం సామాన్య ప్రజలకు లభించేది కాదు. అతి పురాతనమైన యీ దేవాలయాలు శిథిలావస్థలో వుండగా, వాటి నన్నిటిని బాగు చేయించడమే కాక అతిసుందర నవీన



శ్రీ ఎ. కె. గోపాలన్

కట్టడాలుగా, వెలలేనిరాళ్ళతో, ఇటుకలతో సమకూర్చారు. ఈనాడు ఈదేవాలయాలను చేలాది సోవియట్ పౌరులు విదేశస్థులు ప్రతినిత్యమూ చూస్తూ వుంటారు. క్రెమ్లిన్ లోపలి భాగంలో వున్న క్రానోటెవియాగుడుల గోపురమంత సౌందర్య కట్టడం ప్రపంచంలో మరెచ్చటా కనిపించడంచే అతిశయోక్తి కాదేమరు. ఆధునిక దేవాలయాలను అసంఖ్యాకంగా మేము చూచాము. బాప్టిస్టు చర్చలను, రోమన్ కేథలిక్ చర్చలను మేము వీక్షించాము."

సర్వమతాలకు సమానఆదరణ

ఇంగ్లండులోని మిడిల్‌టన్‌వాసి, మిస్టర్ వాట్ రష్యాలోగల మత స్వాతంత్ర్యం గురించి ఒక పరిశోధన చేశాడు. రష్యాలో నలుమూలలా పర్యటించి ఆయన ఈ విధంగా వ్రాశాడు: "మతబోధలను పొందడానికై ఎవరికీ ఎట్టి నిర్బంధమూ, ఆటంకమూలేదు. పాఠశాలలో ఏ మతమును గురించి బోధ జరుగుటలేదు; కాని మత బోధనకై, చర్చలు ఉచితముక్తమవుతున్నాయి. మత తత్వాన్ని గురించిన బోధనలకై పిల్లలను తెప్పతల్లి దండ్రులు వారికిష్టమైన చర్చలకు పంపవచ్చును. మత బోధనలు తీసివేయడం నిషేధణ యిచ్చేటందుకై కొన్ని ఉదాహరణలు కలవు" సోవియట్ యూనియన్ చూచివచ్చిన ఇద్దరైనా బ్రిటిషు కార్మికులు ఈవిధంగా చెప్పారు. మాస్కోలో ఎలు మత శాఖలకు చెందిన చర్చిలు కలవు. (అ) ఛాందస క్రైస్తవ చర్చిలు 19 (ఆ) ఇతర నమ్మకాలకు చెందిన దేవాలయాలు 22. రోమన్ కేథలిక్కులపై ఎట్టి నిర్బంధాలు నియమాలు లేనేలేవు. యువకులు, పిల్లలు, వృద్ధులు ప్రార్థన జరుపుకుందుకు 3 చర్చిలు; మతబోధకులు కాగోరేవారికి విద్య నేర్చేందుకై 3 మతబోధక పాఠశాలలు వున్నాయి. మతాచార్యులు, ఆస్పత్రులను, గృహాలను సందర్శిస్తూ వుంటారు. వివాహాలలో మతాచార్యులు వీటికి అధ్వర్యం వహించి శాస్త్రోక్తంగా జరిపిస్తారు. "మేము చర్చిలోనికి ప్రవేశించగనే ఒక వింతను గమనించాము. చర్చి ప్రాంగణంవద్ద అనేక విదేశ రాయబారుల కారులు వున్నవి. చర్చిలో విదేశ రాయబారులు,ఉద్యోగులు దైవప్రార్థన చేసుకుంటున్నారు. ప్రత్యేకం వ్యతిరేకంగా విదేశాలలో జరిగిన విష ప్రచారానికి, ఈ విదేశీయ రాయబారులు రష్యా మత స్వాతంత్ర్యాన్ని గురించి యిప్పుడైనా స్పష్టంగా నిజాన్ని ప్రకటించాలి. రష్యాలో ఒక మతంకంటె ఇంకొకమతం అధికమనే దృష్టితో ఏ మతమూ ప్రత్యేకం ఆదరింపబడదు. తక్కువనే దృష్టితో ఏ మతమూ నిరాదరింపబడదు. అన్ని మతాలకు, అన్ని మతస్థులకు సమాన గౌరవం, స్థానం ప్రతిపత్తి వుంది. బ్రిటిష్ పార్లమెంటు సభ్యుడు మిస్టర్ డేలీస్ తీమణి ఇటీవలనే రష్యాను సందర్శించింది. బాప్టిస్టు చర్చిని ఆమె పరిశీలించి ఇలా రాసింది; 11 ఎవరికి మతాభిమానం కలదో, ఆ ప్రజలంతా అమితానందంతో, స్వేచ్ఛతో చర్చిలకు హాజరవుతున్నారు. ఇలా హాజరవుతున్న ప్రజలనేక మందిని నేను చూచాను. నేను చూసిన బాప్టిస్టు చర్చి ఎంతో కాలపునాటిది. ఎంతో అందంగాఅది తీర్చిదిద్దికట్టబడింది. దానికి కావలసిన మరమ్మతులన్నిటినీ చేయడమేగాక, ఒక సుందర శిల్పఖండంవలే దానిని ప్రభుత్వం తయారుచేసింది. ప్రతివారమూ ఆ చర్చికి ఎంతోమంది హాజరయ్యేవారు; ప్రార్థనలు సవ్యవెళ్ళిపోయేవారు. సోవియట్ న్యాయచట్టం ప్రకారం ఏ వ్యక్తి అయినా ఏ మతాన్నయినా అవలంబించవచ్చును; తనకిష్టమొచ్చిన మతాన్ని స్వీకరించవచ్చును. సోవియట్ సూత్రాల ప్రకారం ప్రజల స్వాతంత్ర్యాన్ని చైతన్యాన్ని అరికట్టడ మొకటోటుంది."

వేలాది దేవాలయాలు

మత స్నేహబృందమనే ఒక సంఘ సభ్యులు ఈమధ్య నేసోవియట్ దేశాన్ని సందర్శించారు. అందులో కొందరు మతాచార్యులూకూడా వున్నారు. సోవియట్ యూనియన్‌పై వారు ప్రధానంగా యిలా వివరించారు:" మేము బాప్టిస్టు నాయకులను కలుసుకున్నాము. మోనిటులోని మొదటి 4 వేల బాప్టిస్టు చర్చలు కలవని వారు మాతో చెప్పార